


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 25-06-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 236 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# ఈజిప్టు చేరుకున్న మోదీ..

## 26 ఏళ్ల తర్వాత ఆ దేశానికి మన ప్రధాని



కైరో: విదేశీ పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈజిప్టు కు చేరుకున్నారు. మూడు రోజుల అమెరికా అధికారిక పర్యటన అనంతరం ప్రధాని మోదీ.. కైరోకు పయనమైన విషయం తెలిసిందే. స్థానిక విమానాశ్రయంలో మోదీకి ఈజిప్టు ప్రధాని ముస్తఫా మద్‌బౌలీ ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మోదీ ఈజిప్టు సేనల గౌరవ వందనం స్వీకరించారు. ఇదిలా ఉండగా.. 1997 తర్వాత భారత ప్రధాని ఒకరు ఈజిప్టులో పర్యటించడం ఇదే తొలిసారి. ప్రధానిగా నరేంద్ర మోదీకి ఇది ఈజిప్టు తొలి పర్యటన.

ఆ దేశ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్-సిసి ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ రెండు రోజుల పాటు ఈజిప్టులో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఈజిప్టు, పాలస్తీనాల్లో ఉండి పోరాడి మరణించిన భారతీయ సైనికులకు నివాళులు అర్పించనున్నారు. వారి కోసం హెలియోపొలిస్ కామన్‌వెల్త్ వార్ గ్రేవ్ సిమెట్రీలో స్మారకం నిర్మించారు. దీంతో పాటు అతి పురాతన అల్ హకీమ్

తరువాయి 2లో..

# ఏపీలో కొత్తగా సబ్ డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటు

## జగన్ సర్కార్ నోటిఫికేషన్ !



అమరావతి, (విజయభాను న్యూస్) : భూముల రీసర్వే అనంతరం పాలన, పౌర సేవలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా చేపట్టేలా కొన్ని జిల్లాల్లో కొత్తగా సబ్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అనకాపల్లి, చిత్తూరు, కఅష్ణా, పార్వతీపురం మన్యం, నెల్లూరు, శ్రీకాకుళం, తిరుపతి, విజయనగరం, కడప, కోనసీమ, ఏలూరు, కర్నూలు, తూర్పు గోదావరి జిల్లాల్లో సబ్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్టాంపులు - రిజిస్ట్రేషన్ల శాఖ తరఫున నోటిఫికేషన్ జారీ అయ్యింది. తక్షణమే ఈ నోటిఫికేషన్ అమల్లోకి వస్తుందని ప్రభుత్వం పేర్కొంది.కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ డిస్ట్రిక్ట్‌లలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటవుతాయని ప్రభుత్వం పేర్కొంది. అలాగే కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌లలోని రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది. రిజిస్ట్రేషన్ల చట్టం 1908లోని

## తిరుమలలో జూన్ 26న గదుల కోటా విడుదల

తిరుమల: శ్రీవారి భక్తుల సౌకర్యార్థం తితిదే షెడ్యూల్ ప్రకారం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు, గదుల కోటాను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు, సెప్టెంబరు నెలలకు సంబంధించిన గదుల కోటాను జూన్ 26న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు తెలిపింది.

తిరుమల, తిరుపతి, తలకోన ప్రాంతాల్లోని గదులను భక్తులు బుక్ చేసుకోవచ్చు. భక్తులు https://tirupatibalaji.ap.gov.in వెబ్‌సైట్‌లో గదులను బుక్ చేసుకోవచ్చు.



## ఇండియాలో 10 బిలియన్ల డాలర్ల పెట్టుబడి : గూగుల్ సీఈవో

వాషింగ్టన్: గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఆపరేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తెలిపారు. వాషింగ్టన్‌లో ప్రధాని మోదీతో చర్చలు తర్వాత ఆయన ఈ విషయాన్ని తెలిపారు. తమ కంపెనీ ద్వారా ఇండియాలో డిజిటైజేషన్ ఫండ్ కింద సుమారు 10 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఇండియాలో ఫిన్‌టెక్ నాయకత్వానికి తాము కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. యూపీఐ, ఆధార్ లాంటి సేవల్ని మరింత విస్తరించనున్నట్లు వెల్లడించారు. డిజిటల్ ఇండియా విజన్‌ను మరింత విస్తరించేందుకు తాము ప్రయత్నించనున్నట్లు పిచాయ్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పనిచేస్తున్న కంపెనీలకు ఊతం ఇవ్వనున్నట్లు చెప్పారు. భారతీయ భాషల్లోకి బాట్ ను తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

## విజయవాడలో వైభవంగా జగన్నాథ రథయాత్ర..

### ప్రారంభించిన గవర్నర్



విజయవాడ, (విజయభాను న్యూస్) : ఇస్కాన్ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర వైభవంగా జరిగింది. బందరు రోడ్డులోని డీ అడ్రస్‌మాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రథయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరై జగన్నాథ రథానికి కొబ్బరికాయ కొట్టి

తరువాయి 2లో..

### పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా

## జై శంకర్ కీలక ప్రకటన



దిల్లీ: పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ కీలక ప్రకటన చేశారు. త్వరలో రెండోదశ పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం (పీఎస్‌పీ-2.0) ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇందులో కొత్త పాస్‌పోర్ట్‌లకు దరఖాస్తు చేసుకోవడంతో పాటు, ఈ-పాస్‌పోర్ట్‌లను అప్‌గ్రేడ్ చేసుకునేందుకు కూడా వీలుకల్పిస్తామన్నారు. ఈ మేరకు ప్రజలకు పాస్‌పోర్ట్, సంబంధిత

తరువాయి 2లో..




# జగనన్న సురక్ష'ను విజయవంతం చేయండి

■ అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రయోజనం పొందాలి

■ పి.కోటేశ్వరరావు జిల్లా ప్రత్యేకాధికారి, కమిషనర్ డైరక్టర్ మున్సిపల్ అడ్మినస్ట్రేషన్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బాధ్యతతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా ప్రత్యేకాధికారి, కమిషనర్ డైరక్టర్, మున్సిపల్ అడ్మినస్ట్రేషన్ పి.కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ లతో కలిసి జగనన్న సురక్ష పథకం అమలుపై జిల్లా అధికారులతో మరియు క్షేత్రస్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, జోనల్ కమిషనర్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం చాలా ముఖ్యమని, అధికారులందరూ బాధ్యతతో పనిచేయాలన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చే ప్రతి అర్జీని పెండింగ్ లేకుండా జగనన్న సురక్ష ద్వారా పరిష్కారం చూపాలని అన్నారు. వలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు సంతృప్తి స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. అర్హులై ఉండి ఇంకా ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే వారిని గుర్తించి సమస్య పరిష్కారానికి కావాల్సిన పత్రాలు సేకరించాలన్నారు. మండల స్పెషలాఫీసర్లు రేపటి నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించాలని, జూన్ 1 నుంచి క్యాంపులు నిర్వహించాలన్నారు. నియోజకవర్గ స్పెసల్ ఆఫీసర్లు ఎమ్మెల్యేలతో కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు.

జులై ఒకటి నుంచి జరుగు క్యాంపింగ్ సమయంలో

తరువాయి 2లో..



## సి సి రోడ్లు, కాలువలకు మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆరిలోవ ప్రాంతంలోని మౌలిక వసతుల కల్పనకు విశేష కృషి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రెండువ జోన్ 11వ వార్డు పరిధిలోని గాంధీనగర్లో జివిఎంసి నిధుల నుండి రూ.22 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, సిసి కాలువలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరిలోవ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇప్పటికే ఈ ప్రాంతంలో కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరంలోని ఆరిలోవ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. గాంధీ నగర్ లో రూ.22 లక్షలు వెచ్చించి రోడ్లు, కాలువలు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేశామన్నారు. పనులు వెంటనే ప్రారంభించి నిర్ణయత సమయానికే అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ అప్పాజీ, వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీ మైదానంలో మెక్కలు నాటిన అధికారులు



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** :ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో శనివారం ఉదయం వర్సిటీ అధికారులు మెక్కలు నాటారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఏయూ మైదానం చుట్టూ మెక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో రెండు సంవత్సరాల కంటే అధిక వయసు కలగిన మెక్కలను ప్రత్యేకంగా తీసుకువచ్చి మైదానం చుట్టూ నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణ రావు, ఆచార్య టి.శోభశ్రీ, డీన్ ఆచార్య ఎన్.ఏ.డి పాల్, డాక్టర్ ప్రకాష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. రావి, వేప, నేరేడు, తెల్లమద్ది,మహాగని, తురాయి, బాదం,గానుగ, బిళ్వ వంటి మెక్కలను మైదానం చుట్టూ నాటారు.

## ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ



విజయనగరం : బుదరాయవలస పిఎస్లో నమైన సైబరు నేరంలో నిందితుడిని అరెస్టు చేసి, పోయిన నగదులో రూ.8.64 లక్షలు రికవరీ చేయుటలో మంచి ప్రతిభ కనబర్చిన ఎస్ఐ సిహెచ్. నవీన్ పడాల్ ను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రత్యేకంగా అభినందించి, జ్ఞాపికను, ప్రశంసా పత్రంను అందజేసారు. అదే విధంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చి, గత మాసం లో నమోదైన కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయుటలోను, పోయిన ఆస్తులను రికవరీ చేసినందుకు, గంజాయి అక్రమ రవాణను నియంత్రించి, ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులు చీపురుపల్లి సిఐ జి. సంజీవరావు, బొండపల్లి ఎస్ఐ ఎస్.రవి, సిసిఎస్ ఎస్ఐ ఎస్. సుదర్శన్, డిసిఆర్బి ఎస్ఐ ఆర్. వాసుదేవ్, ఎఎస్ఐ ఎ. గౌరీ శంకర్, హెచ్సి జి. జనార్ధనరావు, కానిస్టేబుళ్ళు జి. లావణ్య, టి. అప్పల నాయుడు, జి. దాసు, కే.రమేష్, ఎం. మురళి, ఎన్. రవి కుమార్, జి.గౌరీ శంకర్, హెరీంగార్డు ఎం. సురేష్లను జిల్లా ఎస్పీ ఎం. దీపిక అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు. ఈ సమీక్షా సమావేశంలో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీధర్, ట్రాఫిక్ డిఎస్పీ డి.విశ్వనాథ్, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, డిటిసి డిఎస్పీ వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, న్యాయ సలహాదారులు వై.పరశురాం, డివిఓ ఎఓ వెంకట రమణ, సిఐలు జి.రాంబాబు, జె.మురళి, రాజశేఖర్, బి.వెంకటరావు, సిహెచ్. లక్ష్మణరావు, ఎస్.బాల సూర్యారావు, బి. నాగేశ్వరరావు, విజయనాథ్, ఎం.నాగేశ్వరరావు, జి.సంజీవరావు, హెచ్.ఉపేంద్రరావు, కే.రవికుమార్, ఎస్.సింహాద్రి నాయుడు, ఎల్.అప్పలనాయుడు, వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అధిష్ఠానం నుంచి పిలుపు..

### ఢిల్లీకి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్ : తెలంగాణపై భాజపా అధిష్ఠానం దృష్టి సారించింది. పార్టీలో నెలకొన్న తాజా పరిణామాలపై భాజపా అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సీనియర్ నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని దిల్లీ రావాలని ఆదేశించిన విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కూడా దిల్లీకి రావాలని పార్టీ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. దీంతో హైదరాబాద్‌లో ఇవాళ్టి కార్యక్రమాలను రద్దు చేసుకున్న కిషన్‌రెడ్డి.. దిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈటల, రాజగోపాల్‌రెడ్డితో నిర్వహించ నున్న భేటీలో కిషన్‌రెడ్డి పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ భాజపా కాస్త డీలా పడినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీలో నెలకొన్న స్తబ్దతను తొలగించి.. అసంతృప్త నేతలను బుజ్జగించే పనిపై భాజపా అధిష్ఠానం దృష్టి పెట్టింది. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్టీలో నెలకొన్న పరిస్థితులపై ఆరా తీశారు. పార్టీ చేరికల కమిటీ ఛైర్మన్‌గా ఉన్న ఈటల రాజేందర్‌తో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇతర పార్టీలకు వెళ్తున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వీరిని దిల్లీకి రావాలని ఆదేశించడం ప్రాధాన్యత సంతరించుకొంది.

కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఈటల, రాజగోపాల్‌రెడ్డితో పాటు పలువురు సీనియర్లను పిలుపించుకొని మాట్లా డాలని నిర్ణయించింది. మొత్తం మీద తెలంగాణ భాజపా నేతల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరుకు చెక్ పెట్టాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## 30 నుంచి గిరిజనులకు పోడు పట్టాలు..

### ఆసిఫాబాద్‌లో పంపిణీ చేయనున్న సీఎం కేసీఆర్



హైదరాబాద్, : రాష్ట్రంలో గిరిజనులకు ఈ నెల 30 నుంచి గిరిజనులకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలో జరిగే కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పాల్గొని, పంపిణీకి శ్రీకారం చుట్టనున్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లాలు, నియోజకవర్గాల్లో అదే రోజు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్నారు. ఈ నెల 24 నుంచే పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రకటించినప్పటికీ అనివార్య కారణాలతో ప్రభుత్వం ఈ నెల 30వ వాయిదా వేసింది. జాతీయ ఎన్నికల కమిటీ రాష్ట్రంలో పర్యటిస్తుండడం, పర్యటనలో భాగంగా రెండురోజులుగా జిల్లా కలెక్టర్లకు శిక్షణాతరగతులు నిర్వహిస్తున్నది. అదే సందర్భంలో ఈ నెల 29న బక్రీద్ పండుగ కూడా ఉండడం.. వీటన్నిటి నేపథ్యంలో ప్రకటించిన కార్యక్రమాన్ని జూన్ 30కి వాయిదా వేయాలని నిర్ణయించింది. ఆసిఫాబాద్ పర్యటన సీఎం కేసీఆర్ ఆసిఫాబాద్ కలెక్టరేట్, జిల్లా పోలీసుల ప్రధాన కార్యాలయాలకు ప్రారంభోత్సవం చేయనున్నారు.

# ఈజిప్టు చేరుకున్న మోదీ..

మసీదునూ మోదీ సందర్శిస్తారు. ఈజిప్టు ప్రధానితో రౌండ్ టేబుల్ సమావేశంతో పాటు ఇతర నేతలు, ఉన్నతాధికారులు, ప్రవాస భారతీయులతో ప్రధాని మోదీ భేటీ కానున్నారు.

ఇదిలా ఉండగా..ఈ ఏడాది భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్-సిసి పాల్గొన్న విషయం తెలిసిందే. అరబ్, ఆఫ్రికా దేశాల రాజకీయాల్లో ఈజిప్టు ఎంతో కీలకంగా వ్యవహరిస్తుందనే చెప్పవచ్చు. ఆఫ్రికా, ఐరోపా మార్కెట్లకు ప్రధాన గేట్‌వేగానూ ఈ దేశాన్ని పరిగణిస్తారు. అలాంటి ఈజిప్టుతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరుచుకునేందుకు భారత్ ఆసక్తి చూపుతోంది.

## ఏపీలో కొత్తగా సబ్ డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటు

సెక్షన్ 5 ప్రకారం ఈ కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న గ్రామాలు ఇక నుంచి కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌ల పరిధిలోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ సేవల కోసం గ్రామ సచివాలయాల పరిధిని కూడా నోటిఫికేషన్‌లో పేర్కొంది.

## జగనన్న సురక్ష'ను విజయవంతం చేయండి

క్యాంప్ జరుగు చోట ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున మాట్లాడుతూ జూలై ఒకటో తేదీ నుంచి నెలాఖరు వరకు జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లాలో నిర్వహించబడుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న 656 సచివాలయాలలో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ పరిధిలో ఐదు సచివాలయాలను ఒక క్లస్టర్ గా క్యాంపు నిర్వహిస్తారని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతి సచివాలయంలోనూ క్యాంపు ఏర్పాటు ఉంటుందని తెలిపారు. పట్టణ పరిధిలో 607 సచివాలయాలకు గాను 189 క్యాంపులు నిర్వహణకు ప్రణాళిక చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతంలో 70 టీములు గ్రామీణ ప్రాంతంలో 8 టీములు పనిచేస్తాయని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లను ప్రత్యేక అధికారికి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఇంకనూ ఎవరైనా అర్హత ఉండి లబ్ధి పొందనట్లైతే ముందుగా ఈ వారం రోజులు పాటు ప్రతి ఇంటికి వచ్చు వాలంటీర్లు, సెక్రటేరియట్ సిబ్బందికి తమ అర్హతలు అందించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. క్యాంపు నిర్వహణ రోజులలో వృద్ధులకు వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశించారు.

అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీనివాస్ మూర్తి, ఆర్డీవో భాస్కర్ రెడ్డి, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ, గ్రామ, వార్డు సచివాలయ జిల్లా ఇంఛార్జి పూర్ణిమా దేవి, జోనల్ కమిషనర్లు, జిల్లా అధికారులు, క్షేత్రస్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు , జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా జై శంకర్ కీలక ప్రకటన

సేవలను సకాలంలో, విశ్వసనీయంగా, పారదర్శకంగా, సమర్థంగా అందిస్తామని ప్రతిన బూనిన కేంద్రంతో కలిసి రావాలని భారత్‌తో పాటు, విదేశాల్లో పాస్‌పోర్టులు జారీ చేస్తున్న అధికారులకు జై శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "మనం త్వరలో పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ (పీఎస్‌పీ) వెర్షన్ 2.0ను ప్రారంభించబోతున్నాం. ప్రజలకు (ఈజ్ ఆఫ్ లివింగ్)ను పెంపొందించాలన్న ప్రధాని మోదీ ఆలోచనకు అనుగుణంగా మేం ఈ కార్యక్రమాన్ని తలపెడుతున్నాం. E అంటే.. డిజిటల్ విధానంలో పౌరులకు మెరుగైన పాస్‌పోర్టు సేవలు అందించడం. A అంటే.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సేవలను అందించడం. S అంటే.. ఈ-పాస్‌పోర్టులను ఉపయోగించి సులభతరమైన విదేశీ ప్రయాణాన్ని అందించడం. E అంటే.. మెరుగైన డేటా భద్రత" అని జై శంకర్ వివరించారు. జైశంకర్ ప్రకటనను కేంద్ర విదేశాంగశాఖ అధికారప్రతినిధి ఆరిందమ్ బాగ్చి ట్విటర్‌లో పోస్టు చేశారు. జై శంకర్ మాటలను తూచతప్పకుండా పాటిస్తామని, ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని రాసుకొచ్చారు.

కొవిడ్ వ్యాప్తి తర్వాత భారత్‌లో పాస్‌పోర్టులకు డిమాండ్ ఏర్పడిందని జైశంకర్ అన్నారు. రోజువారీ అపాయింట్‌మెంట్లు అమాంతం పెరిగిపోవడంతో వారాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు.

2022లో దాదాపు 13.32 మిలియన్ల పాస్‌పోర్టులను జారీ చేసినట్లు చెప్పిన ఆయన.. 2021తో పోల్చుకుంటే వీటి సంఖ్య 63 శాతం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. భారత్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 'డిజిటల్ ఇండియా'ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం (పీఎస్‌పీ) దోహదం చేసిందని జై శంకర్ తన సందేశంలో పేర్కొన్నారు. mPassport సేవా మొబైల్ యాప్, mPassport పోలీస్ యాప్, DigiLocker తో పీఎస్‌పీని అనుసంధానం చేయడంతో పాటు, 'ఎక్కడి నుంచైనా పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకోండి' లాంటి పథకాలతో డిజిటల్ ఇండియా దిశగా అడుగులు వేయడంలో పీఎస్‌పీ తన పాత్ర పోషించింది" అని జై శంకర్ పేర్కొన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన 2014 నాటికి దేశంలో 77 పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు ఉంటే.. ప్రస్తుతం 523 ఉన్నట్లు ఆయన గుర్తు చేశారు.

## విజయవాడలో వైభవంగా జగన్నాథ రథయాత్ర..

### ప్రారంభించిన గవర్నర్

ప్రత్యేక పూజలు చేశారు. హరేరామ.. హరే కృష్ణ నామస్మరణతో జగన్నాథుని రథయాత్ర నగర ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. పురవీధుల్లో వస్తున్న యాత్రకు భక్తులు ఘనస్వాగతం పలికారు. కోలాటం, సంప్రదాయ నృత్యాలు అలరించాయి. సంకీర్తనలతో జగన్నాథ నామస్మరణ మిన్నంటింది. నిజమైన ఆధ్యాత్మిక భావనతోనే సోదర భావం కలుగుతుందని ఇస్కాన్ విజయవాడ మందిర అధ్యక్షులు చక్రదారిదాస్ తెలిపారు. విజయవాడ నగరంలో 3రోజుల పాటు రథోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు. మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, భాజపా నేత పాతూరి నాగభూషణం, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు విచ్చేసి రథానికి పూజలు చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

– సిడిఎంఎ, జిల్లా ప్రత్యేక అధికారి పి.కోటేశ్వరరావు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిడిఎంఎ, జిల్లా ప్రత్యేక అధికారి పి.కోటేశ్వరరావు వైద్య శాఖ సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన 2వ జోన్, 10వ వార్డు రవీందర్ నగర్ పరిధిలోని సుందర్ నగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మతో కలిసి సందర్శించారు. హాస్పటలలో గల మౌలిక వసతుల వివరాలను డిఎంఓహెచ్ ను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ కు ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని, పడకలు ఎన్ని ఉన్నాయి.., మందుల వివరాలు, చికిత్స అందించే విధానం, ఎంతమంది వైద్యులు, ఇతర ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో తాగునీటి కొరకు ఆర్.ఓ. ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, డిఎంఓహెచ్ జగదీశ్వరరావు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్.కిషోర్, డిపిఓ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు అన్ని పథకాలు అందేలా చూడాలి

## - ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక (విజయభాను న్యూస్): లబ్ధిదారులకు అన్ని పథకాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదేశిం చారు. టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సురక్ష ద్వారా అధికారులు, వాలటీర్లు, సచివాలయం, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు.

రానున్న ఎన్నికల్లో మళ్ళీ వైఎస్సార్సీపి ప్రభుత్వం అధికారం రావాలన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అదేశాలు తూచా తప్పకుండా అందరం పాటించా లన్నారు. పథకాలు అందని వారికి ఎందుకు అందలేదు అనే విషయం తెలుసుకుని తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైకాపా ఇంచార్జ తిప్పల దేవన్ రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, చందు, రాజాన రామారావు, పల్లా చినతల్లి, దర్మాల శ్రీను,యువశ్రీ, వాడపల్లి, రామచంద్రరాజు, ధర్మాల శ్రీను, బొడ్డ గోంవింద, చిత్రాడ రమణ, పూర్ణ, దానప్పలు, గౌస్, కోమటి శ్రీను, శంకరనారాయణ, మంగరాజు, రాజన వెంకటరావు, మంత్రి మంజుల, కన్వీనర్లు, గృహ సారధులు పాల్గోన్నారు.

# సదన్ కాటేజీ రూమ్ ఒక్కంటికి రూ. 10,00,000/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో నూతనంగా నిర్మించుచున్న శివ సదన్ కాటేజీ లో రూము ఒక్కంటికి చెన్నై కు చెందిన పి.ఎస్.కుమార్ గురుపరన్ కె.శాంతి దంపతులు రూ.10,00,000/- విరాళమును దేవస్థానం కార్యనిర్వహణాధికారి కి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు.

# చోడవరంలో ఘనంగా జగన్నాధుని దశావతార మహోత్సవాలు

## - శ్రీ నరసింహావతారంలో జగన్నాధుని దర్శనం

## - పులకించిన భక్తజనం



బలభద్ర సుభద్ర సమేతంగాశ్రీ నరసింహావతారంలో దర్శనమిచ్చిన స్వామివారు

**చోడవరం, విజయభాను న్యూస్ :** చోడవరం పట్టణం కేశవ స్వామి దేవస్థానం, కళ్యాణ మండపం నందు నిర్వహిస్తున్న జగన్నాథ స్వామి దశ అవతార దర్శనం మహెూత్సవ కార్యక్రమం ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా శనివారం శ్రీ నరసింహావతారం అలంకరణలో జగన్నాథ స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు బలబద్ర, సుభద్ర, సమేత జగన్నాథ స్వామి వారికి విశేషాలంకరణ చేసి, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శ్రీ నరసింహావతారంలో భక్తులకు దర్శనం కల్పించారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుండి స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. కాగా ఆదివారం ఐదవ రోజున శ్రీ వామన- శ్రీ పరశురామ అవతారంలో స్వామి వారు దర్శనం ఇవ్వనున్నారు.

# గొల్లవెల్లి కనకారావు కు నివాళులు అర్పించిన గ్రామ పెద్దలు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం పి.బోనంగి వాస్తువులైన గొల్లవల్లి కనకారావు ఇటీవల అనారోగ్యంగా మృతి చెందారు.. ఈ మేరకు ఆయన స్వగృహము అయిన పి.బోనంగిలో ఆయన పెద్దకర్మ నిర్వహించారు.. ఈయన చిత్రపటానికి గ్రామ పెద్దలు ప్రముఖ కాంట్రాక్టర్ పైల ఎర్రి నాయుడు, పరవాడ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, వెన్నెల పాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, పి. బోనంగి మాజీ ఎంపీటీసీ సభ్యులు డెక్క శ్రీనివాసరావు, బండారు బోయన్న, పెద్ద చెరువు ఆయా కొట్టు దారుల సంఘం ప్రెసిడెంట్ రెడ్డి శ్రీనివాస రావు,మాజీ ఆర్ఈసిఎస్ ఛైర్మన్ చెల్లా కనకారావు, టిడిపి సినియర్ నాయకులు మంగళ సూరిబాబు,స్థానిక వైసీపీ నాయకులు శివ,బాబు ఎల్ఐసి సింహాద్రి తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలో వేసి ఘన నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ప్రముఖ కాంట్రాక్టర్ పైల ఎర్రి నాయుడు ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు..ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# ఆక్రమణలు తొలగింపు

అరకులోయ (విజయభాను న్యూస్ )పర్యాటక కేంద్రం మైన అరకులోయ మండల కేంద్రం గల ప్రభుత్వంభూమిలో గిరిజన నేతరీలు ఆక్రమణ చేసి నిర్మిస్తున్న లాడ్జి నీ శనివారం. పంచాయతీ అధికారులు అలాగే రెవెన్యూ అధికారులు తొలగించరు ఈ కార్యక్రమం పంచాయతీ అధికారులు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యం

## - ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్



పరవాడ, (విజయభాను న్యూస్) : పరవాడ:ప్రజల సంక్షేమమే ప్రభూత్వ లక్ష్యం అని ఎమ్మెలోయే అదీప్ రాజ్ అన్నారు.79 వ వార్డు దేశపాత్రునిపాలెంలో శనివారం మూడవరోజు గడప గడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.నవరత్నాలు లో భాగంగా అమ్మఒడి,రైతు భరోసా,చేయూత,ఆసరా వంటి పథకాలతో ప్రతి ఇంట లబ్ది చేకూరిందని అన్నారు.సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని,మరలా జగనన్నే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా ఇంచార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు,సీనియర్ నాయకులు కాసు అంజిరెడ్డి,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ పూర్ణ,యూత్ లీడర్ కర్రి వినోద్,వెన్నెపాలెం సర్పంచి వెన్నెల అప్పారావు, జే సి ఎస్ మండల కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు,కన్వినర్లు పండూరి రమణ,కళ్యాణి, సురేష్,రేబాక నరేష్,మాజీ ఎంపీటీసి సంజీవమ్మ,లక్కరాజు రాము,స్థానిక వైకాపా నాయకులు, పైల హరీష్,అధికారులు,సచివాలయ సిబ్బంది,వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం పరిశీలన



శిక్షణా కేంద్రాన్ని పరిశీలిస్తున్న పీడీ కళ్యాణ చక్రవర్తి

రాజాం (విజయభాను న్యూస్) : రాజాం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వెలుగుశాఖ ఆధ్వర్యంలో మహిళలకు ఇస్తున్న కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని డీఆర్డీఏ పీడీ ఎ.కళ్యాణ చక్రవర్తి శనివారం పరిశీలించారు. శిక్షణార్థులు వద్ద వివరాలు సేకరించారు. శిక్షణ అనంతరం కుట్టుమిషన్లు పెట్టేందుకు రుణాలు ఇస్తామని వెల్లడించారు. ఆసక్తి ఉన్నవారికి విజయవాడలో ఎంప్లాయిమెంట్ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీ చిరంజీవి, ఏపీఎం దధికుమార్, ఎస్వీఈపీ బీపీఎం శేషగిరిరావు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించడానికే జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశమని కో జడ్పిటిసి నర్మాల కుమార్ అన్నారు. శనివారం మండలంలో దోసూరు సచివాలయంలో జగనన్న సురక్ష పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్మాల కుమార్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు 11 రకాల సేవలను ఉచితంగా అందజేస్తా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజాన పద్మజ అప్పారావు, సర్పంచ్ సుజాత, సచివాలయం కన్వీనర్లు గొర్లి ప్రసన్నకుమార్, గండి శ్రీదేవి, నేతల శ్రీను, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ విఆర్ఓ లక్ష్మి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# నృసింహా స్వామి వారికి భక్తుల తాకిడి



అక్కయ్యపాలెం, (విజయభాను న్యూస్) : స్థానిక టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ స్వామి వారు నృసింహస్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నృసింహస్వామి అవతారం శనివారం కావడంతో భక్తులతో వేలాదిగా తరలి వచ్చారు శ్రీ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం తరపున శ్రీ నృసింహస్వామి అవతారంలో ఉన్న శ్రీ జగన్నాథస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శనివారం ఉదయం నుండి శ్రీ స్వామివారికి విశేష అర్చనలు, సహస్రనామార్చనలు ప్రత్యేక పూజలు జరిగాయి. శనివారం నగరంలో శ్రీ జగన్నాథ స్వామి వారి ఉత్సవాలలో భాగంగా నృసింహావతారం పురస్కరించుకొని నేడు సింహాచలం దేవస్థానం తరుపున ఆలయ స్థానాచార్యులు టి.రాజు గోపాల్ ప్రధానా చార్యులు రమణమూర్తి ఆలయ సహాయ కార్య కార్యనిర్వహణాధికారి భ్రమరాంభ, నరసింహ రాజు పర్యవేక్షకులు పాలూరి నర్సింగరావు సునీల్ కుమార్ నాదస్వర వేదమంత్రాలతో నృసింహస్వామి అవతారం గల జగన్నాథ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిం చారు. దేవాదాయ శాఖ ఉప కమీషనర్ ఎన్. సుజాత, సహాయ కమీషనర్ మరియు ఫెస్టివల్ ఆఫీసర్ కె శిరీష, ఈ ఓ టి. రాజగోపాల్ రెడ్డి, అర్చకులు పద్మనాభా చార్యులు తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

# నృసింహ అవతారంలో జగన్నాధుడు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ న్యూస్ స్థానిక శ్రీ జగన్నాథ స్వామి ఆలయ ఇద్రజమనం లో మందిరం జగన్నాధుడు శనివారం. నృసింహ అవతారంలో. భక్తులకుదర్శన మిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అత్యధిక సంఖ్యలో ప్రజలు కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన రైతుల జీవనోపాధులు పెంచేలా చర్యలు

సీతంపేట, (విజయభాను న్యూస్) : గిరిజన రైతుల జీవనోపాధులు పెంచేలా చర్యలు చేపట్టాలని, యువతకు ఉద్యోగా వకాశాలు కల్పించాలని నారీశక్తి అవార్డు గ్రహీత పడాల భూదేవి అన్నారు. విశాఖపట్నంలో వ్యవసాయ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కమిషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్స్ అండ్ ప్రైజెస్(సీఏసీపీ) ప్రాంతీయ సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఏసీపీ ఛైర్మన్ విజయపాల్ శర్మ నేతృత్వంలో జరిగిన సమావేశానికి ఏడు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయడం మనందరి భాధ్యత : మాజీ మంత్రి



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : జీవి యంసి జోన్ 1 - 1,2,3 వార్డులు తగరపువలస బంతాట మైదానంలో జీవి ఎం సి పరిధిలో గల 1,2,3 వార్డు లకి సంబందించిన వాలంటీర్లు గృహ సారథులు నాయకులు తో జగనన్న సురక్ష కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు ముఖ్య ఆహ్వానితులు భీమిలి శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా అవంతి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఆర్హత ఉన్న ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసినప్పటికీ సంతృప్తి చెందకుండా నూటికి నూరు శాతం అమలు కావాలనీ రాష్ట్రంలో ఏ ఒక్కరూ పథకం అందుకోకుండా ఉండాలని అలా చేరాలి అంటే ప్రజలు వద్దకు వెళ్ళి వారి సమస్యలు తెలుసుకోవడం తో పాటు సంక్షేమ పథకాలు ఎందువలన అందడం లేదో ఆ కారణం తెలుసుకుని దానికి తగిన పరిష్కారం చేయడం ఒకటే సరైన మార్గం అని ఈ జగనన్న సురక్ష కార్య క్రమం చేపట్టడం జరుగుతుందని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో పలువురు కి పలు రకాలైన కారణాలు చేత పథకాలు రాలేదని చెప్పడం రాష్ట్రంలో అన్ని చోట్లా ప్రతీ ప్రజాప్రతినిధులు కు ఎదురయ్యే సమస్య ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అలాంటి సమస్యలు పరిష్కారం కి ఇది సరైన వేదికగా మారనుందని దీని వలన ప్రజలకు సేవలు మరింత చేరువ కావడంతో పాటు వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచన ఎప్పుడూ ప్రజలకు మంచి పాలన అందించాలనే ఉంటుందని ప్రజలకు మంచి చేసే ఈ కార్యక్రమం విషయంలో ఎవరూ ఎలాంటి నిర్లక్ష్య వైఖరి చూపకుండా భాధ్యత తో పని చేసి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు జీవియంసి అదికారులు జీవియంసి నాయకులు సచివాలయం కన్వినర్ లు గృహ సారథులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## అమెరికాకు మోడీ

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా పర్యటన సంఘ్ పరివార్, గోడీ మీడియా సంకీర్తలనతో ముగిసింది. అమెరికా అధ్యక్షులు జోరు బైడెన్ దంపతుల ఆహ్వానం మేరకు శ్వేతసౌధం చేరుకున్న మోడీకి ఘనమైన ఆతిథ్యమే లభించింది. బహుమతులు ఇచ్చిపుచ్చుకున్నారు. బైడెన్‌కు ఆయన 80 ఏళ్ల జన్మదినోత్సవాన్ని ప్రతిబింబించేలా సహస్ర చంద్ర దర్శన కానుకను, ఆయన భార్య జిల్ బైడెన్‌కు పర్యావరణ కార్యకర్త అని పేరుండటంతో 'పచ్చ' రంగు వజ్రాన్ని మోడీ సమర్పించారు. ఫోటోలు దిగడంలో మక్కువ ఉన్న నేతగా పేరున్న మోడీకి బైడెన్ పురాతన కెమెరాను బహూకరించారు. అమెరికా కాంగ్రెస్‌ను ఉద్దేశించి మోడీ చేసిన ప్రసంగం అసాంతం కట్టుకథలేనన్నది సర్వత్రా విని పిస్తున్న మాట. ద్వైపాక్షిక చర్చలు, ఒప్పందాలు జరిగినమాట వాస్తవం. కానీ భారత ప్రజలకు ఒరిగిందేమిటి? రక్షణ రంగంలో స్వీయ సమృద్ధి సాధిస్తున్నామంటూ ఇక్కడ గొప్పలు చెబుతూ అమెరికా రక్షణ కంపెనీలతో కొనుగోళ్ల ఒప్పందాలు చేసుకోవడం దేనికి సంకేతం? నింగి, నేలా సర్వం ప్రయివేటీకరించి కార్పొరేట్ మిత్రులకు దోచిపెడుతున్న మోడీ సర్కార్ అమెరికాతో చేసుకున్న ప్రతి ఒప్పందంలోనూ క్రోనీల మేళ్లు చూసుకుందే తప్ప దానివల్ల దేశానికి పొంచివున్న ముప్పు గురించి పట్టించుకోకపోవడం దారుణం.. టెలికాం, సాంకేతిక, పర్యావరణ, ఆరోగ్య రంగాల్లో చేసుకున్న ఒప్పందాల్లోనూ దేశ ప్రయోజనాల కన్నా కార్పొరేట్ల ప్రయోజనాలకే మోడీ అధిక ప్రాధాన్యమిచ్చారు. బిఎస్ఎన్ఎల్‌ను చావుదెబ్బ తీసి జియో గుత్తాధిపత్యానికి బాటలు వేసిన మోడీ సర్కార్ , ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చే అమెరికన్ టెలికాం సాంకేతికత వల్ల ప్రయోజనమెవరికో వేరే చెప్పనవసరం లేదు. ఇరుదేశా ధినేతల దృష్టిలో బంధం బలోపేతం కావడమంటే అటు అమెరికా కంపెనీ లకు, ఇటు భారత క్రోనీలకు లబ్ధి చేకూర్చడమే. గుజరాత్ మారణకాండ నేపథ్యంలో మోడీని తమ గడ్డపై అడుగుకూడా పెట్టనివ్వబోమని ఒకప్పుడు భీష్మించిన శ్వేతసౌధం ఇప్పుడు ఎర్ర తివాచీ పరచి స్వాగత సత్కారాలు ఏర్పాటు చేయడం వెనుక మర్మం ఏమిటి? ఇదంతా మోడీ ఘనతేనని ఆయన భజనపరులు ఆకాశానికెత్తేయడంలో ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు. మైనార్టీల ప్రాణాలను చిదిమేసి, మానవ హక్కులను కాలరాసిన మతతత్వ నేతకు ఆతిథ్యం ఇవ్వడం సిగ్గుచేటు అంటూ బైడెన్ పార్టీకే చెందిన పలువురు సెనెటర్లు బహిరంగంగానే చీకొట్టారు. ఇదే అంశంపై 70 మంది ప్రజాప్రతినిధులు బైడెన్‌కు లేఖాస్త్రాన్ని సంధించారు. వాస్తవానికి చైనాకు పక్కలో బల్లెంలా సైనిక కూటమిని కూర్పు చేయాలని తహతహలాడుతున్న అమెరికాకు మోడీ పెద్ద వనరుగా కనిపిస్తున్నారు. అందుకే ఇంతటి ఘన సత్కారాలు. 2014లో అధికారంలోకి వచ్చిననాటి నుంచీ భారత్‌లో ఒక్కరోజైనా పాత్రికేయుల సమావేశంలో మాట్లాడేందుకు చేవ చూపలేని మోడీ...శ్వేతసౌధం ఒత్తిళ్లతో మీడియా ముందుకు రాక తప్పలేదు. ది వాల్‌స్ట్రీట్ జర్నల్ వార్తా సంస్థ ప్రతినిధి అడిగిన ప్రశ్నతో మోడీ బిత్తర చూపులు చూస్తున్నట్టు ఉన్న వీడియో ఒకటి ఆయన భారత్ చేరుకోకముందే విశ్వవ్యాప్తంగా చక్కర్లు కొట్టేస్తోంది. భారత్‌లో పెరిగిపోతున్న మానవ హక్కుల ఉల్లంఘన, మతపరమైన వివక్ష నివారణకు తీసుకున్న చర్యలేమిటి అని సదరు జర్నలిస్టు నిలదీశారు. ఇక భారత్ నుంచి పిటిఐ వార్తాసంస్థ ప్రతినిధి మోడీ మనస్సు కష్టపెట్టకుండా వాతావరణ మార్పులకు సంబంధించిన సాధారణ ప్రశ్నతో సరిపెట్టారు. భారత్, అమెరికా ప్రజాస్వామ్య దేశాలని, ఇరుదేశాల డిఎన్ఎలోనే ప్రజాస్వామ్యం ఇమిడి వున్నందన ఏ రూపంలోనూ వివక్షకు తావులేదని మోడీ ఉద్ఘోషించారు. దేశదేశాల్లో యుద్ధోన్మాదాన్ని రాజేస్తూ మానవ హక్కులను కాలరాస్తున్న అమెరికా పంచన మోడీ పలికిన పలుకులు పచ్చి అబద్ధాల మూటగా రాజకీయ విశ్లేషకులు పెద విరి చారు. పాత్రికేయులు, మానవ హక్కుల కార్యకర్తలు, మైనా ర్టీలు, ఆదివాసీలను లక్ష్యంగా చేసుకొని యథేచ్ఛగా జరుగు తున్న దాడులు, మైనార్టీలపై గోగూండాల అరాచకాలు నిత్యకృత్యంగా దేశంలో కొనసాగుతుంటే వివక్షకే తావు లేదన్నట్టు, ప్రభుత్వం చేయాల్సిందీ ఏమీ లేదని మోడీ బుకా యించడం సిగ్గుచేటు. బిజెపి పాలిత మణిపూర్‌లో హింసాగ్ని మంటలు ఎగిసి పడుతుంటే, దాని గురించి కొంచెం కూడా పట్టించు కోకుండా అమెరికాకు పయనమైన మోడీ సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు ఆ రెండే కాదు..చాలానే మిగిలిపోయాయి. నిత్యం ఎగబాకుతున్న నిత్యావసరాల ధరలు, కోరలు చాస్తున్న నిరుద్యోగం, రైతుల కడగండ్లు, ఆడబిడ్డలపై అకృత్యాలు ఇవేవీ మోడీ సర్కార్‌కు మానవ హక్కుల ఉల్లంఘనగా అనిపించలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్షాల గొంతు నులుముతూ, రాష్ట్రాల హక్కుల హరిస్తూ ప్రజాస్వామ్యాన్ని నిత్యం పరిహాస మాడుతుంటే అమెరికా వెళ్లి అంతా బాగుంది అనడం మోడీ ఆత్మవంచనకు పరాకాష్ట. బిజెపి ప్రభుత్వమాడుతున్న ఈ నాటకాలకు తెర దించాల్సిందే. పాట్నా వేదికగా జరిగిన ప్రతిపక్షాల భేటీ ఈ దిశగా గొప్ప ముందడుగు.

# పేదరికం కష్టాలు దాటి...

## విండీస్ టూర్‌కు ఎంపికయ్యానని తెలియగానే నాన్న ఏడ్చేశాడు : యశస్వీ




ఐపీఎల్ పదహారో సీజన్ (IPL 2023,) లో దంచి కొట్టిన యశస్వీ జైస్వాల్ ఇప్పుడు పట్టలేనంత సంతోషంతో ఉన్నాడు. వెస్టిండీస్ పర్యటనకు సెలెక్ట్ అవ్వడమే అందుకు కారణం. యశస్వీ టెస్టులకు ఎంపిక య్యాడని తెలియ గానే అతడి తండ్రి భూపేంద్ర జైస్వాల్ ఏడ్చేశాడట. ఈ విషయాన్ని యశస్వీ ఈరోజు చెప్పాడు. 'నాకు టెస్టు జట్టులో చోటు దక్కిందని తెలిసిన వెంటనే నాన్న ఏడ్చేశాడు. ఆనందతో ఆయనకు కన్నీళ్లు ఆగలేదు. నేను మా అమ్మను ఇంకా కలవలేదు. త్వరలోనే వాళ్లిద్దరినీ కలుస్తా. టెస్టు జట్టుకు సెలెక్ట్ కావడంతో చాలా సంతోషంగా ఉంది. విండీస్ టూర్‌లో నా సత్తా మేరకు ఆడడానికి ప్రయత్నిస్తా. అయితే.. ఒకింత కంగారుగా ఉంది. కానీ, క్రీజులోకి వెళ్లాక నా తరహా గేమ్ ఆడతా' అని యశస్వీ చెప్పుకొచ్చాడు. పదహారో సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ కు ఆడిన యశస్వీ 14 మ్యాచుల్లో 625 పరుగులు బాదాడు. అందులో 5 హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ ఉన్నాయి.

### పేదరికం కష్టాలు దాటి

టీ20ల్లో దుమ్మురేపుతున్న యశస్వీ పేదరికం కష్టాలు అనుభవించాడు. కుటుంబంతో కలిసి పానీ పూరీలు కూడా అమ్మాడు. ఎన్ని కష్టాలు వచ్చినా.. క్రికెటర్ అవ్వాలన్న తన కలను మాత్రం మరిచిపోలేదు. అండర్ -19 వరల్డ్ కప్ లో సంచలన ఆటతో వార్తల్లో నిలిచాడు. ఆపై దేశవాళీ టోర్నీలో పరుగుల వరద పారించాడు. ఈ ఏడాది ఇరానీ కప్ లో తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ కొట్టాడు. దాంతో, ఒకే మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించిన సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు.

### ఇరానీ కప్‌లో యశస్వీ సెంచరీ అభివాదం స్టాండ్ బై ప్లేయర్‌గా

ఐపీఎల్ 16 వసీజన్‌లో వేగవంతమైన ఫిఫ్టీ బాది యశస్వీ మరోసారి తన సత్తా చాటాడు. అంతేకాదు ముంబై ఇండియన్స్‌పై శతకంతో చెలరేగిన యశస్వీ సింహ గర్జన చేశాడు. దాంతో, అతడిని ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు స్టాండ్ బై ప్లేయర్‌గా ఎంపిక చేశారు. అయితే.. ఫైనల్లో ఆడే అవకాశం రాలేదు. విండీస్ పర్యటన రూపంలో యశస్వీకి మరో చాన్స్ వచ్చింది. టెస్టు సిరీస్‌లో తన మార్క్ ఆటతో ఆకట్టుకోవాలని ఈ యంగ్‌స్టర్ తహతహలాడుతున్నాడు. విండీస్ టూర్‌లో భారత జట్టు రెండు టెస్టులు, మూడు వన్డేలు, 5 టీ20లు ఆడుతుంది. మొదటి టెస్టు జూలై 12న మొదలవ్వనుంది.

# ఎన్ఎస్‌జీలో సభ్యత్వం.. భారత్‌కు అమెరికా మద్దతు

వాషింగ్టన్: అణు సరఫరాదారుల సమూహం (న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్-NSG)లో భారత్ చేరేందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని అమెరికా (USA) పునరుద్ఘాటించింది. ఈ విషయంలో భావసారూప్యత కలిగిన భాగస్వాములతో కలిసి వెళ్లేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. ప్రధాని మోదీ అమెరికా పర్యటన తర్వాత అమెరికా తన నిర్ణయాన్ని వెల్లడించడం గమనార్హం. ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమావేశం అనంతరం ఇరుదేశాలు సంయుక్తంగా ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. భూ వాతావరణాన్ని ప్రభావితం చేసే కర్బన ఉద్గారాలను తగ్గించే ప్రయత్నాల్లో అణుశక్తి పోషించే ముఖ్యపాత్రను నొక్కి చెప్పారు. అంతేకాకుండా భవిష్యత్‌లో ఇంధన అవసరాలను పరిష్కరించేందుకు, వాతావరణాన్ని పరిరక్షించుకునేందుకు అణుశక్తిని ఓ వనరుగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కొవ్వాడలో అణు ప్రాజెక్టు కోసం టెక్నో-కమర్షియల్ ఆఫర్‌ను అభివృద్ధి చేసేందుకు అమెరికాకు చెందిన వెస్టింగ్‌హౌస్ ఎలక్ట్రిక్ కంపెనీకి అవకాశాలను సులభతరం చేసేందుకు ఇరు దేశాలు స్వాగతించాయి. అంతేకాకుండా ఈ విషయంలో అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీ (యూఎస్ డీఓఈ), భారత్‌లోని అణుశక్తి విభాగం (DAE) మధ్య సంప్రదింపులను ఇరుదేశాల నేతలు అభినందించారు. రానున్న కాలంలో దేశీయ వినియోగం, ఎగుమతి కోసం సహకార పద్ధతిలో చిన్న తరహా అణు రియాక్టర్ టెక్నాలజీ అభివృద్ధి అంశాన్ని కూడా గుర్తించినట్లు మోదీ, బైడెన్ తమ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే అణుసరఫరాదారుల సమూహంలో భారత్‌కు తన మద్దతు ప్రకటించినట్లు తెలుస్తోంది.

### అసలేంటీ ఎన్ఎస్‌జీ?

అణుశక్తిని సరఫరా చేసే దేశాల సమూహమే న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్ (NSG). ఇది అణు సంబంధిత ఎగుమతుల కోసం మార్గదర్శకాలను అమలు చేయడం ద్వారా అణ్వాయుధాల వ్యాప్తిని నిరోధించడానికి దోహదం చేస్తుంది. 1974లో దీనిని ఏర్పాటు చేశారు. ఎన్ఎస్‌జీ మార్గదర్శకాలు వివిధ అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉంటాయి. ప్రస్తుతం ఎన్ఎస్‌జీలో అమెరికా, చైనా, రష్యా, ఉక్రెయిన్, మెక్సికో, అర్జెంటీనా, సైప్రస్, ఐర్లాండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇటలీ, నార్వే తదితర 48 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. బరాక్ ఒబామా అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఎన్ఎస్‌జీ కూటమిలో భాగస్వామ్యం కోసం భారత్ ప్రయత్నించింది. చైనా వ్యతిరేకించడంతో ఈ ప్రక్రియలో ముందడుగుపడలేదు. మరోవైపు భారత్ సభ్యత్వాన్ని న్యూజిలాండ్, ఐర్లాండ్, ఆస్ట్రియా దేశాలు కూడా వ్యతిరేకిస్తున్నాయి.

# మండుతున్న మణిపూర్‌ను చల్లార్చండి

## : ప్రధాని జోక్యానికి కాంగ్రెస్ డిమాండ్

న్యూఢిల్లీ : మణిపూర్ వ్యవహారంలో ప్రధాని నరేంద్ర మోదీ మౌనాన్ని కాంగ్రెస్ పార్టీ ఆక్షేపించింది. మణిపూర్ భగ్గుమంటుంటే ప్రధాని నోరు మెదపకపోవడంపై మండిపడింది. గత కొద్దివారాలుగా మణిపూర్‌లో అల్లర్లు చెలరేగుతున్నా కేంద్రం చేష్టలుడిగి చూస్తోందని దుయ్యబట్టింది. మణిపూర్‌లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రధాని నరేంద్ర మోదీ తక్షణమే చొరవ చూపాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేశారు. మణిపూర్ అంశంలో ప్రధాని జోక్యం చేసుకుని అక్కడి పరిస్థితిని చక్కదిద్దాలని అన్నారు. కాగా, ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మే 3 నుంచి భగ్గుమంటూనే ఉంది. కుకీ వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలతో నెలకొన్న ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. ఇంఫాల్ తూర్పు జిల్లాల్లోని చింగరేల్‌లో మణిపూర్ మంత్రి ఎల్ సుసింద్రో ప్రైవేట్ గోడౌన్‌కు కొందరు నిప్పంటించారు. ఆందోళనకారులు ఈ గోడౌన్‌కు నిప్పంటించడంతో ఇది పూర్తిగా దగ్ధమైందని పోలీసులు తెలిపారు.

ఇదే జిల్లాలోని ఖురై ప్రాంతంలో మణిపూర్ ఆహార శాఖ మంత్రి నివాసానికి కొందరు నిప్పంఇంచే ప్రయత్నం చేశారు. సకాలంలో పోలీసులు వీరిని అడ్డగించడంతో వారి ప్రయత్నం విఫలమైంది. మంత్రి నివాసం నుంచి ఆందోళనకారులను చెద్దరగొట్టేందుకు పోలీసులు పలు మార్లు భాష్ప వాయు గోళాలను ప్రయోగించారు.

ఈ ఘటనల్లో ఎవరికి ప్రాణ నష్టం వాటిల్లకపోవడంతో పోలీసులు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలతో నిరాశ్రయులైన వారికి ఇండ్లను నిర్మించేందుకు అవసరమైన స్థలాలను మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ పరిశీలించిన కొద్దిసేపటికే మంత్రి గోడౌన్, నివాసంపై దాడులు జరగడం విశేషం.

# సమయం కవి

## గీతార్థం యిదిగో

- గీత ఒక కల్ప వృక్షము
- అది శ్రీ కృష్ణునిచే నాటబడినది
- వ్యాసునిచే పెంచబడినది
- ఉపనిషత్తులు దాని విత్తనములు
- జ్ఞాన ప్రభోదమే దాని అంకురం
- వివిధ శాస్త్ర రహస్యములు దాని కొమ్మలు
- విషయ విరక్తి, సహనము దాని చిగుళ్లు
- పరమాత్మ యొక్క పద్మముల పాద పద్మముల యందు
- భక్తియే దాని పుష్ప సుగంధం
- మోక్షమే దాని ఫలం
- నీవు దేవునివైపు ఒక అడుగు వేసినచో
- దైవం నీ వైపు పది అడుగులు వేయును
- నీ కర్తవ్యం నీవు చిత్తశుద్ధితో చేసినచో
- దైవం నీవు పొందవలసిన ఫలితం కన్న ఎక్కువే యిచ్చును
- కొండ గృహంలోనికి వెళ్లి అది పలుకలేదే అని తలంపకుము
- నీవు ధ్వని చేయి - అది ప్రతధ్వని చేయును
- ధనముతో వస్తువులను కొనగలము
- కాని మనఃశాంతిని కొనలేము
- ప్రలోభాలకు లొంగని మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

... కవితా రచన
శ్రీ స్వామి అప్పాజి భగవాన్

# పంచాంగం

మాసం : ఆషాడం; తిథి : సప్తమి రా.8.22; పుబ్బ ఉ.7.23; వ.మ.1.13ల 2.57.

ఆదివారం 25-06-2023

a **మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

b **వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయు నపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది.

c **మిథునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్ధి నులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

d **కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

e **సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

f **కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

g **తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

h **వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగుతాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

i **ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్దుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.

j **మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

k **కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగుతున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూలమవుతాయి.

L **మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభావం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# స్వామి కన్నా నామమే మిన్న

## సంకీర్తన



అయోధ్యా నగరంలో శ్రీరామచంద్ర భగవానుడు రాజ దర్బారులో విరాజిల్లుతున్నాడు. దేవర్షి నారదుడు, విశ్వా మిత్రుడు, వశిష్ఠాది మహర్షులెందరో ఉన్న ఆ సభలో ఒక ధార్మిక విషయం మీద చర్చ కొనసాగుతోంది. ఉన్నట్టుండి నారద మహర్షిభగవంతుడు గొప్పవాడా? భగవన్నామం గొప్పదా? అన్న సమస్యను లేవనెత్తాడు. దానిపై అక్కడ వాగ్వివాదం చెలరేగింది. కాలం గడుస్తున్నదే గాని ఋషి గణం ఒక నిర్ణయానికి రాలేకపోయారు. అదే సమయంలో హనుమంతుడు ఆ సభలోకి అడుగుపెట్టాడు. అతన్ని చూడగానే దేవర్షి మదిలో ఓ ఆలోచన మెరిసింది. వెంటనే ఆయన వాయు పుత్రుని వద్దకెళ్ళి, మహావీరా! ఇప్పుడు నీవు శ్రీరామునితోబాటు ఋషి వర్యులందరికీ నమస్కరించు. ఒక్క విశ్వామిత్రునికి మాత్రం నమస్కరించవద్దు. కారణం తర్వాత చెబుతాను అన్నాడు. నారదుని మాట కాదనలేక ఆయన చెప్పినట్టు చేశాడు హనుమ. విశ్వామిత్ర మహర్షి మనస్సు చివుక్కుమంది. అది కనిపెట్టిన నారదుడు ఒక్క అంగలో విశ్వామిత్రుని చెంత చేరి, మహర్షీ! హనుమంతునికి ఎంత గర్వమో చూశారా? నిండు సభలో మీకు తప్ప అందరికీ నమస్కరించాడు. మీరు తక్షణం అతడిని శిక్షింపజేయాలి! అన్నాడు.

దాంతో విశ్వామిత్రుడు అగ్నిహోత్రుడయ్యాడు.

ఆయన శ్రీరాముని సమీపించి, రాజా! నీకళ్ళెదుటే ఆంజనేయుడు నన్ను ఘోరంగా అవమానించాడు. కనుక రేపు సూర్యుడు అస్తమించే లోగా నీ చేతులతో అతనికి మరణదండన విధించాలి! అని ఆజ్ఞాపించాడు. శ్రీరాముడు నిశ్చేష్టుడయ్యాడు... అనన్య భక్తుడైన మారుతికి మరణదండన విధించడమా?... ఇది తనకు సాధ్యమయ్యే పనేనా... ఏమిటీ సంకట పరిస్థితి?... చాలాసేపు మథనపడి చివరకు గురువాజ్ఞ పాటించక తప్పదని నిర్ణయించుకున్నాడాయన. ఈ విషయం కొద్దిసేపట్లోనే నగరమంతా వ్యాపించింది. హనుమంతునికి మహాదుఃఖం కలిగింది. నారదుని చూస్తూ దేవర్షీ! మీరు చెప్పినట్టు చేసినందుకు ఇదా ఫలితం? భగవానుడు రేపు నన్ను వధిస్తాడు. ఇప్పుడు నేనేం చెయ్యాలి? అన్నాడు రుద్ధమైన కంఠంతో. అప్పుడు నారదుడు హనుమంతా! భయపడకు.

రేపు బ్రహ్మ ముహూర్తంలో సరయూ నదిలో స్నానంచేసి, చేతులు జోడించి శ్రీరామ జయ రామ జయ జయ రామ అని జపించు. విశ్వాస పూర్వకంగా చెబుతున్నాను. నీకెటువంటి ప్రమాదం జరగదు! అని అభయమిచ్చాడు. మరునాడు సూర్యోదయానికి పూర్వమే హనుమంతుడు సరయూ నదీ తీరానికి వచ్చాడు. స్నానమాచరించి నారద మహర్షి చెప్పిన విధంగా రామనామాన్ని జపించసాగాడు. జరగబోయే సంఘటన తిలకించడానికి మహర్షులతోబాటు అశేష జనం అక్కడికి వచ్చారు. శ్రీరాముడు హనుమంతునికి కొంత దూరంలో నిలబడి, కరుణార్ద్ర దృష్టితో చూస్తూ, అనిచ్ఛాపూర్వకంగానే అతడిపై బాణాలను వర్షింప సాగాడు. అలా సూర్యాస్తమయం వరకూ శ్రీరాముడు బాణాలు వర్షింపజేస్తున్నా ఏ ఒక్కటీ శ్రీ రామనామం జపిస్తున్న మారుతిని బాధించలేకపోయింది. కుంభకర్ణాది మహారాక్షసులను వధించడంలో ఉపయోగించిన భయంకరాస్త్రాలు కూడా నిరుపయోగమయ్యాయి. ఇలా కాదని శ్రీరామ భగవానుడు బ్రహ్మాస్త్రాన్ని ఎత్తాడు. హనుమ చిరునవ్వుతో శ్రీరాముని చూస్తూ ఆత్మసమర్పణ చేసి, పూర్ణ్భావంతో ఆయన నామాన్ని జపిస్తూ స్థిరచిత్తంతో నిలబడిపోయాడు. పరిస్థితి గమనించిన నారదుడు విశ్వామిత్రుని చూస్తూ, మహర్షీ! ఇక మీరు మారుతిపై కోపాన్ని ఉపసంహరించుకొని బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని నివారించండి. ఇప్పటికే శ్రీరాముడు అలసిపోయి ఉన్నాడు. ఇక్కడున్న అశేష జనవాహినితోపాటు మీరుకూడా శ్రీరామనామ మహిమను ప్రత్యక్షంగా చూశారు కదా! అన్నాడు చిరుదరహాసంతో. భగవంతుని కంటే భగవన్నామమే మిన్న అయినదని విశ్వామిత్రునితోపాటు అక్కడున్న యావన్మందికీ అర్థమైంది.

అది నిరూపించడానికే నారదుడీ గొడవను సృష్టించాడని తేటతెల్లమైంది... విశ్వామిత్రుడు శ్రీరాముని చేత బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని విరమింపజేశాడు. ఆనందంతో వచ్చి వాయుపుత్రుడు తన ప్రభువు చరణకమలాలపై వ్రాలిపోయాడు. పిమ్మట విశ్వామిత్రునికి ప్రణమిల్లాడు. ప్రసన్న వదనంతో విశ్వామిత్ర మహర్షి హనుమను ఆశీర్వదించి- సంపూర్ణ శ్రద్ధాభక్తులతో శ్రీరామనామాన్ని జపించేవారికి సర్వపాపాలు హరించబడతాయనీ, సకల శుభాలు కలుగుతాయని ప్రవచిం చాడు. అందుకే అడుగడుగునా ఈ కలియుగంలో పాపారాశులే కనబడుతున్నా సరే శ్రీరామ నామాన్ని జపిస్తే చాలు ఆ పాపరాశులు మనలను అంటవు. నిరంతరమూ రామనామంతో మనసు, తనువు పులకించేలా జపం చేయగలగాలి. ప్రహ్లాదుడు చెప్పినట్టుగా తింటున్నా, తాగుతున్నా, నిద్రిస్తున్నా, నడుస్తున్నా సరే ఎపుడైనా భగవంతుని నామాన్ని మాత్రం వదలరాదు.

# 33వవార్డులో నివాస గృహాల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## వార్డు కార్పొరేటర్ విల్లూరి డా. చక్రవర్తి



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధి లో 33వవార్డు వెంకటేశ్వరమెట్ట, ఏరియా ప్రాంతంలో నివాస గృహాల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని టిడిపి విశాఖపట్నం పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి విశాఖ కలెక్టర్ ఆఫీసుకు వెళ్లి ఆయిన ఛాంబర్ లో విశాఖ జిల్లా కలెక్టర్ డా.మల్లికార్జున తో మాట్లాడుతూ 2002వ సంవత్సరంలో వెంకటేశ్వర మెట్ట శ్రీ వెంకట గౌరీ గ్రంథాలయం వద్ద ఎనిమిది మంది జడ్జిలతో ఉచిత న్యాయ సలహా సదస్సు నేను ఏర్పాటు చేసి అక్కడ ఉన్న ప్రజలు, నేను ఆ యొక్క సమస్యను జడ్జిలు వివరిస్తే, వారు అప్పటి ఎండోమెంట్ ఈవో, కమిషనర్ ని ఆఫ్ ద కోర్ట్ వారి చాంబర్కి పిలిపించి వీరందరూ 1920 నుంచి పక్కా రిజిస్టర్ డాక్యుమెంట్తో ఉన్నారు, మీ దగ్గర ఈ ల్యాండ్ కు సంబంధించి మీది అని డాక్యుమెంట్స్ ఏమన్నా ఉన్నాయని వారు అడిగారు. వారు ఈ స్థలం సంబంధించి దేవాదాయ శాఖ అధికారులు ఆరు పర్యాలు కోర్టు చుట్టూ తిరిగిన వారు ఎటువంటి డాక్యుమెంట్ చూపించకపోవడంతో, ఈ సమస్య అక్కడ తో ఆగిపోయి, మరలా 2023 సంవత్సరము లో అక్కడ వారికి నోటీసులు ఇవ్వడం, అలాగే శిధిలమైన భవనాలు పడగొట్టి, ఇల్లు కట్టుకుందాం అంటే? ఈ స్థలం దేవాదాయశాఖ కి చెందిందని నోటీసు బోర్డులు పెట్టడం జరుగుతుందని, అని చెబుతూ, అధికారులకు డబ్బులు ఇస్తే ఇల్లు కట్టుకోమని, లేని పక్షంలో దేవాదాయశాఖ అధికారులు స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నారు, అలాగే వెంకటేశ్వర మెట్ట ప్రాంతంలో సుమారు 150 సంవత్స రాలుగా 500 కుటుంబాల జన జీవనం సాగిస్తున్నాయన్నాయని చక్రవర్తి చెప్పారు. ఆ గృహాలకు సంబంధించి క్రియ, విక్రయ, గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్లుకు ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదన్నారు. అయితే 2003 సంవత్సరంలో అప్పటి ఈవో, పెద్దింటి జగన్మోహన్రావు, 1450 సర్వే నెంబర్ స్థలం పై ఎటువంటి గెజిట్ పబ్లికేషన్ లేకుండా చైర్మన్ మరియు స్థానికులు మధ్య నెలకొన్న వివాదం కారణంగా ఆయా గృహాల స్థలం దేవాదాయశాఖ కు చెందినదంటూ.. వాటిపై ఎటువంటి రిజిస్ట్రేషన్లు చేయవద్దంటూ... రిజిస్ట్రేషన్ కార్యాలయానికి లేఖ రాయడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయిందని వివరించారు.

తదుపరి మా పార్టీ నాయకుల ప్రయత్నాల్ల నేపథ్యంలో మళ్లీ 2018 నుంచి 2021 సంవత్సరం వరకు 53 గృహాలకు రిజిస్ట్రేషన్లు జరిగాయి అన్నారు. అయితే మళ్లీ దేవాదాయ శాఖ అధికారులు మెలిక పెట్టడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మళ్లీ ఆగి పోయిందని చెప్పారు. దీంతో వారి గృహాలపై లోన్లు రాకపోవడంతో పిల్లల విద్యా, ఉద్యోగ, వ్యాపార అవసరాలకు ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ కు విల్లూరి వివరిస్తూ వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరడమైనది....అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అక్కడ ఉన్న వెంకటేశ్వర స్వామి గుడికి ప్రత్యు న్యాయంగా వేరొక స్థలాన్ని ఇస్తూ అక్కడ ఉన్న నివాసితులకు రెగ్యులరైజేషన్ చేస్తామని వారు నాకు చెప్పడం జరిగింది

# జగనన్న సురక్ష సక్రమంగా నిర్వహించాలి



సమీక్షిస్తున్న ప్రత్యేకాధికారి సుధాకర్ రావు

రాజాం (విజయభాను న్యూస్) : జగనన్న సురక్ష ఇంటింటి సర్వే సక్రమంగా నిర్వహించాలని ప్రత్యేకాధికారి బి.సుధాకర్ బాబు అన్నారు. ఈ నెల 24 నుండి 30 లోపల సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. వాలంటీర్లతో పాటు సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా ఈ సర్వే లో పాల్గొనాలని సూచించారు. శనివారం రాజాం మండలపరిషత్ కార్యాలయంలో పలుశాఖల అధికారులుతో సమీక్షించారు. ఈ సర్వే లో మొదటి రెండు రోజులు ఇంటింటికి వెళ్లి వారి అవసరాలను గుర్తించాలని, తర్వాత మూడు రోజులు వాటిని పరిశీలించడానికి, తదుపరి రెండు రోజులు డాకుమెంట్ల తయారీ కి కేటాయించాలన్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు క్యాంపు నిర్వహించా లని, ఈ క్యాంపు లలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు షామియా నాలు, తాగు నీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అదే విధంగా ధ్రువ పత్రాల జారీ కు అవసరమగు స్టేషనరీ, కంప్యూటర్ లు స్కానర్ లు, క్యాంపు వద్దకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇళ్లను సందర్శించేటపుడు ఆయా కుటుంబాలు జగనన్నకు చెబుదాంలో ఇచ్చిన వినతులను కూడా పరిష్కరించాలని చెప్పారు. గృహాలను సందర్శించేటపుడు కైవైసి అవసరమైన వారికి అక్కడే పూర్తిచేసి 11 రకాల సేవలపై ప్రశ్నావళి ద్వారా వారి అవసరాలను తెలుసుకొని సేవలు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. పౌరులకు అవసరమైన పలు రకాల ధృవపత్రాలు శిబిరాలు నిర్వహించే రోజే జారీచేసే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈకార్యక్రమంలోఎంపీడీఓ బాసూరీ శంకరరావు, తహశీల్దార్ ఎస్.కే.రాజు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుడిగా పుట్టడం దేవుడిచ్చిన వరం

## - పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు




విశాఖపట్నం,(విజయభాను న్యూస్) : కళాకారుడుగా జన్మించి పదిమంది ఆదర అభిమానాలు పొందడం పూర్వజన్మ సుకృతం అని విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు పేర్కొన్నారు. ఇందు ఫైవ్ స్టార్ డాన్స్ అకాడమీ రజితోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలువురు కళా సంఘాల ప్రతినిధులను, డాన్స్ మాస్టర్లను ఘనంగా సత్కరించారు. నగరానికి చెందిన ప్రముఖ వెస్టన్ డాన్స్ సంస్థ ఇందు ఫైవ్ స్టార్ తమ 25 వసంతాల వేడుక పౌర గ్రంథాలలో ఘనంగా నిర్వహించారు. డాన్స్ కొరియోగ్రాఫర్ పల్లా శివకుమార్, డైరెక్టర్ యశ్వంత్ ల నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని ఆంధ్ర విశ్వవిద్యా లయం మాజీ రిజిస్టర్ జి స్టార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి పలువురు ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ డాన్స్ ఇన్స్టిట్యూట్ లకు చెందిన చెందిన అనేకమంది చిన్నారులు వెస్టన్, క్లాసికల్, ఫోక్ డాన్సులతో అలరించారు. అవార్డులను ఎమ్మెల్యే ఇతర తెలుగుదేశం నాయకులు అందరూ కలిసి సత్కరించారు.విజయ వేణి, సింగర్ తులసి భాస్కర్, నాగరాజు పట్నాయక్, యశ్వంత్, సాయి, మంజుల, మహావీర్ రెడ్డి, తెలుగు అర్జున్, శ్రీనివాస రావు, తదితరులు అవార్డులు స్వీకరించారు. కార్యక్రమంలో నృత్యాలను ప్రదర్శించారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా సినిమా నటి సునీత, కొరియోగ్రాఫర్ వ్యాఖ్యాత నాని, నటుడు బాబు దేవ్, పలువురు డాన్స్ డైరెక్టర్లు, బాబు రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడు రోజుల్లో సర్వే పూర్తి చేయాలి : కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం, విజయభాను న్యూస్ : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వారం రోజుల్లో ఇంటింటి సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. వాలంటీర్లతో పాటు సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని స్పష్టం చేశారు. శుక్రవారం ఆర్డీవో, డీఎల్డీవో, మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో దూరదృశ్య సమా వేశంలో మాట్లాడారు. ఈ నెల 24 నుంచి సర్వే ప్రారంభించాలన్నారు. అంతకుముందు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన దూర దృశ్య సమావేశంలో పాల్గొన్నారు. జులై ఒకటి నుంచి శిబిరాలు + వచ్చేనెల 1 నుంచి నెలరోజుల పాటు గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక శిబిరాలు నిర్వహిం చనున్నట్లు కలెక్టర్ చెప్పారు. రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నిర్వ హించి, 11 రకాల సేవలను అందజేయాలన్నారు. ఈకేవైసీ అవసరమైన వారికి అక్కడే పూర్తిచేయాలని తెలిపారు. ఎమ్మెల్సీలు సురేష్ బాబు, ఇందుకూరి రఘురాజు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పాల్గొన్నారు.

# గజపతినగరంలో జన సైనికుని అకాల మరణం

## - కదిలి వచ్చిన జన సైన్యం .. - ఆపద కాలంలో మేమున్నామంటూ ఆర్థిక చేయూత - పలువురి హర్షం



చోడవరం, విజయభాను న్యూస్ : మండలంలోని గజపతి నగరం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త శరగడం జగన్నాధ రావు( జానీ) ఈనెల 14న అకాల మరణం చెంద దంతో ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతని అందించేందుకు చోడవరం నియోజకవర్గ జన సైనికులు కదం తొక్కారు. ఆపద కాలంలో మేమున్నా మంటూ ఆ కుటుంబానికి భరోసా కల్పించేందుకు వాట్సాప్ వేదికగా ఇచ్చిన పిలుపుమేరకు జనసైనికులు వారి వారి శక్తి మేరకు ఆర్థికంగా నగదును సమ కూర్చారు. శనివారం జగన్నాధ రావు పెద్దకర్మ సందర్భంగా చోడవరం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు, సిరిపురం రమేష,, జెర్రిపోతుల నానాజీ తదితరులు హాజరై జగన్నాధ రావు కు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఒక మంచి జన సైనికుని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల కు 75 వేల రూపా యల నగదును అందజేశారు. మరికొందరు జనసైనికులు ఆర్థిక చేయూత ఇవ్వనున్నారని వాటిని కూడా త్వరలోనే అందజేస్తామన్నారు. జగన్నాధ రావు కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గూనూరు మూలి నాయుడు, అల్లం రామ అప్పారావు, కర్రీ రమేష్, దాడి వెంకట అప్పారావు, ఏడువాక శ్రీను, పీల మహేష్, ఆడారి రమణ మాలి నాయుడు, నంద వరపు రమాదేవి, నాగులపల్లి శ్రీనివాసరావు, దాడి కుమార్, శరగడం రామకృష్, నవర సరోజిని ఇతర ప్రముఖులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# 74వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం



జగన్నాధ రావు కుటుంబ సభ్యులకు నగదును అందజేస్తున్న జనసేన నాయకులు

గాజువాక (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ పూర్తి సంతృప్తి చెందుతున్నారు కాబట్టే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రతి గడప నుండి కూడా ప్రజలు ఆత్మీ యంగా స్వాగతం పలుకుతున్నారని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్య క్రమంలో భాగంగా జీవీఎంసీ 74 వ వార్డు పరిధి దయాల్ నగర్ లోవ ప్రాంతంలో 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డితో కలిసి ఎమ్మెల్యే నాగిరెడ్డి, నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ దేవన్ రెడ్డిలు పర్యటించారు. శనివారం జరిగిన ఈ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వం అంది స్తున్న అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా లబ్ధిదారులందరికీ అందుతున్నాయా లేవా అని ఆరా తీశారు. స్థానికల నుండి పరిసర ప్రాంతాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకునీ వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జి.వి.ఎం.సి. డిఇ. ఎం.ఆర్.ఎస్ అప్పా రావు, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీహరి,బొడ్డు గోవింద్, ఎస్ రాజా రావు, సచివాలయం సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్స్, కన్వీనర్స్, గృహ శారదలు, వైయస్సార్సీపీ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్వయంతో బాలల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

## ధరణి జిల్లా స్థాయి బాలల సదస్సులో వక్తల పిలుపు




అక్కయ్యపాలెం, విజయ భాను న్యూస్ : విశాఖ నగరం రాష్ట్రంలోనే ఒక ప్రముఖ ప్రాంతంగా, ఎగ్జి క్యూటివ్ కాపిటల్ గా వున్న నేపథ్యంలో ఇక్కడ పిల్లల సమస్యలు చాల ప్రాధన్యత సంతరించు కున్నాయి. నగరంలో పెరుగుతోన్న బాల కార్మికులు, లైసెన్స్ లేకుండా నడుపుతోన్న చైల్డ్ కేర్ ఇన్సిట్యూషన్లు, అధికంగా నమోదు అవుతున్న బాల్య వివాహాలు,మానవ అక్రమ రవాణాలో సయితం మన జిల్లా నుంచి అధిక కేసులు నమోదు కావడం, మరోపక్క పెరుగుతోన్న బాలలపై లైంగిక వేధింపుల కేసులు. ఇవ్వన్నీ పరిష్కరించు కోవాల్సిన బాధ్యత ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలపై వుంది అని వక్తలు అభిప్రాయపడ్డారు. ధరణి సంస్థ ఆధ్వర్యాన శనివారం ద్వారకానగర్ పౌర గ్రంధాలయంలో జరిగిన జిల్లా స్థాయి బాలల సమస్యలు పరిష్కారాలు అనే అంశంపై జరిగిన సదస్సులో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, లేబర్ డిపార్ట్మెంట్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వొచ్చిన స్వచ్చంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎం. సునీత మాట్లాడుతూ విశాఖను చైల్డ్ లేబర్ రహిత నగరంగా మార్చవలసిన అవసరం, బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా బాలల సంక్షేమ అధికారి రమేష్ మాట్లాడుతూ పిల్లలకోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ తీసుకుంటున్న చర్యలు, పథకాలు వివరించారు. ధరణి సంస్థ కార్యదర్శి బి. హరి మాట్లాడుతూ లేబర్ డిపార్ట్మెంట్, పోలీస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో పిల్లల సమస్యల పరిష్కారానికి చొరవ చూపించవొచ్చన్నారు.

విద్యపై జరిగిన చర్చా కార్యక్రమంలో నగరంలో విద్య ప్రయివేటీకరణను అరికట్టాలని, నగరంలో విద్యార్థులకు జూనియర్ కళాశాలలు అందుబాటులో ఉంచాలని సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ ప్రతినిధి గోవిందరాజులు అన్నారు, ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు లయ, సమిధ, చైతన్య శ్రవంతి, నేచర్, సకల్య, ఉర్వి విక్రమ్ చారిటబుల్ ట్రస్ట్, కెన్ ఫౌండేషన్, వార్డు స్థాయి కమ్యూనిటీ ఆర్గనైజషన్స్, వార్డు స్థాయి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలు బే షరతుగా తగ్గించాలి



గాజువాక (విజయభాను న్యూస్): తాము అధికారంలోకి వచ్చిన మరుక్షణమే పెంచిన విద్యుత్ తగ్గిస్తామని జగన్మోహన్ రెడ్డి ఈ 4 సంవత్సరాలలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రాష్ట్ర ప్రజలపై 56 వేల కోట్ల రూపాయలు భారం వేసారని గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం గాజువాక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య ప్రతినిధులు సమావేశంలో విద్యుత్ కోతలపైన. చార్జీలు మోతలపైన రాష్ట్ర ప్రభుత్వం చర్యలను తప్పు పట్టారు. తన సోదరుడైనటువంటి అవినాష్ రెడ్డికి చెందిన షిరిడి సాయిబాబా విద్యుత్ కంపెనీకి ఈ నాలుగేళ్లలో 93 వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దారా దత్తం చేశారని విమర్శించారు. వివిధ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులను దోపిడీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పై తీవ్రమైన ఆందోళన అతి త్వరలోనే చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెదేప నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు, గాజువాక నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు తమరి శివప్రసాద్, 75 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నమ్మి అప్పారావు, గాజువాక నియోజవర్గం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట్రావు,65 వార్డు ప్రధాన కార్యదర్శ కర్రీకృష్ణ, బొంగు రాజు, గాజువాక నియోజవర్గ బీసీ సెల్ నాయకులు సోమనాయుడు ముద్దాన లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలంటూ గంగవరం పోర్ట్ నిర్వాసిత కార్మికులు ధర్నా

## - గంగవరం పోర్టులో ఉద్రిక్తత







గాజువాక (విజయభాను న్యూస్): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు, ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. శనివారం పోర్టు కార్మికులు, ఉద్యోగులు రైల్వే ట్రాక్పై నిరసన వ్యక్తం చేశారు. వేతనాలు పెంచాలని, బకాయి వేతనాలు వెంటనే చెల్లిం చాలని డిమాండ్ చేస్తున్నా పోర్టు యాజమాన్యం పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమా చారం అందు కున్న పోలీసులు ఆందోళన దిగిన కార్మికులను నిలువ రించడంతో గంగ వరం పోర్ట్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గంగవరం పోర్ట్ కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తుండగా ఒక కార్మికునిపై పోలీసులు చేయి చేసు కోవడంతో తీవ్ర ఘర్షణ ఏర్పడి ఉద్రిక్త పరిస్థితి నెల కొంది. దీంతో నిర్వాసిత కార్మి కులు జెట్టీల వైపు పరుగులు తీశారు. సము ద్రాన్ని వేదికగా చేసుకొని ఆందోళన చేపట్టేం దుకు సిద్ధమయ్యాయి. నిర్వాసిత కార్మికుల కుటుంబికులను సయితం గంగవరం పోర్ట్ ప్రధాన ద్వారం వద్దకు రావాలంటూ పిలుపు నిచ్చారు. దీంతో గంగవరం పోర్ట్ ప్రధాన ద్వారం, బెర్త్ - 1వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గత కొన్ని నెలలుగా గంగవరం ఫోర్ట్ కార్మికులు వేతనాలు పెంపుకోసం వివిధ పద్ధతుల్లో ఆందోళన చేపడుతూ వచ్చారు. జిల్లా కలెక్టర్ మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో కూడా చర్చలు నిర్వహించారు. అయితే గంగవరం పోర్ట్ యాజ మాన్య ప్రతినిధులు మొండిగా వ్యవహరించ డంతో జిల్లా కలెక్టర్ సయితం చేతు లెత్తేసారు. దీంతో కార్మికులు శనివారం బెర్త్-1వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టి యాజమాన్యానికి వ్యతిరేఖంగా ధర్నా చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు యాజ మాన్యం ఒత్తిడి మేరకు కాస్త కరుకుగా ప్రవర్తిం చడంతో ఆందోళన ఉద్రితమైంది. వేలాదిమంది కార్మికులు హోరీరున వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా సముద్రాన్ని వేదికగా చేసుకొని ఆందోళన ఉధృతం చేసేందుకు సిద్ధమవ్వగా వీరిని నిలువరించేందుకు స్టీలు ప్లాంట్, గాజువాక, న్యూపోర్ట్ పోలీసులు స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్ సహాయంతో ఆందోళనకారులను అడ్డుకునేం దుకు యత్నించారు. సముద్రంలో లోడింగ్ అన్లో డింగ్, బెర్తుల్లో కార్యకలా పాలను అడ్డుకొనేందుకు వీరు వెళ్తున్నారని భావించిన పోలీ సులు వెనుకనే పరుగులు తీశారు. పదిమంది కార్మికు లను అదులోకి తీసుకొని పోలీసు స్టేషన్కు తరలిం చారు. ఆందోలనకు దిగిన కార్మికుల్లో ఇద్దరిని విధు ల్లోంచి తొలగించినట్లు యాజమాన్యం చెప్పడంతో ఆందోళన మరింత ఉధృతమైంది. గంగవరం పోర్ట్ లిమిటెడ్ లో వేతనాల కోసం కార్మికులు గత 15 ఏళ్లగా డిమాండ్ చేస్తున్నారు. అయినా యాజమాన్యం స్పందించక పోవడంతో కార్మికులు ఆందోళన బాటపట్టారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



రాజాం (విజయభాను న్యూస్) : పట్టణ పరిధిలో కొండంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కు గ్రామానికి చెందిన ఉప్పల సంతోష్ కుమార్ నోట్సు పుస్తకాలు పంపిణీ చేశారు. శనివారం రూ. 10 వేలు విలువగల నోట్ పుస్తకాలును హెచ్ఎం కె.చంద్రినాయుడు చేతులుమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ ను హెచ్ఎంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అభినం దించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిబాబు, సుజాత, పీఎంసీ చైర్మన్ దమయంతి తదితరులు పాల్గొన్నారు.

# ద్వారంపూడి భూ దోపిడీ

## దొంగ డాక్యుమెంట్లతో టిడిఆర్ బాండ్ల మంజూరులో కోట్లాది రూపాయల స్వాహా



కాకినాడ, (విజయభాను న్యూస్) : కాకినాడ నగరంలో మున్సిపల్ కార్పొరేషన్కు చెందిన ప్రభుత్వ భూమిపై టిడిఆర్ బాండ్ల మంజూరి చేయించి 129 కోట్ల భారీ భూ దోపిడీకి కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్ర శేఖర్ రెడ్డి పాల్పడ్డాడని కాకినాడ నగర టిడిపి నాయకులు ఆరోపించారు. సురేష్ నగర్ మున్సిపల్ పార్క్ భూ కుంభకోణంపై తెలుగు దేశం పూర్తి ఆధారాలతో బయటపెట్టామని కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి భూ కుంభ కోణానికి సహాయ సహకారాలు అందించిన మాజీ మేయర్ సుంకర శివప్రసన్న మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు)పై అసత్య ఆరోపణలు చేయడం తగదని చెప్పారు ఈ సందర్భంగా శనివారం జిల్లా టిడిపి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు మాట్లాడుతూ కాకినాడ నగర పరిధిలోని సురేష్ నగర్ పార్కుకు చెందిన ప్రభుత్వ భూమిపై దొంగ డాక్యుమెంట్ సృష్టించి వాటిపై టిడిఆర్ బాండ్ల రూపంలో 129 కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి దోచుకున్నారన్నారు. పూర్తి ఆధారాలతో 129 కోట్ల భూ కుంభకోణం బయటపడడంతో వాటిని కప్పు పుచ్చుకునే దోరణిలో మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న అవగాహన లేని విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ద్వారంపూడి చేస్తున్న అవినీతి అక్రమాలకు మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. సుమారు 6 ఎకరాలలో సురేష్ నగర్ మున్సిపల్ పార్క్ సముదాయంలో వివిధ దశలలో గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి జరగగా నేడు ఆ ప్రభుత్వ భూమిపై ఎమ్మెల్యే ద్వారంపూడి 129 కోట్లు కాజేసారని పేర్కొన్నారు. కార్పొరేషన్కి చెందిన పార్కు స్థలంలో నేడు వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గత దశాబ్దాలుగా రాని వ్యక్తులు తమ స్థలమని కోర్టుని ఆశ్రయించగా కోర్టులో కేసు పెండింగ్లో ఉండగా ఆగమేగాలపై కౌన్సిల్లో టిడిఆర్ బాండ్లు మంజూరు చేసి 129 కోట్లు వైసిపి నాయకులు దోచేశారని ఎమ్మెల్యే ద్వారంపూడికి పెయిడ్ ఆర్టిస్టా వ్యవహిరిస్తున్న సుంకర శివ ప్రసన్న నేడు టీడీపీ నాయకులపై అవగాహన లేని అసత్య ఆరోపణలు చేస్తు న్నారన్నారు.

ఇంకా ఈ సమావేశంలో మాజీ కార్పొరేట్ ఒమ్మి బాలాజీ, పలివెల రవి, నాయకుడు తుమ్మల రమేష్, తెలుగు మహిళలు చిక్కాల సత్యవతి, మీసాల సునీతలు మాట్లా డుతూ ఏరు దాటాక తెప్ప తగలేసే చందాన సుంకర శివ ప్రసన్న వ్యవహరిస్తున్నారని, అవినీతి అక్రమాలతో కాకినాడ నగరాన్ని దోచుకుంటున్న ఎమ్మెల్యే ద్వారంపూడికి భజన చేయడం అవమానకరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు గదుల సాయిబాబా, బంగారు సత్యనారాయణ, కొల్లు కుమారి, రిక్కా లక్ష్మి, కొపనాతి నాగ కుమారి, పిర్ల లక్ష్మి ప్రసన్న, అంబటి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఆత్మగౌరవ సభ వాయిదా



కాకినాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ బీసీల ఆత్మగౌరవ సభ ఈనెల ఆదివారం కాకినాడ సూర్యకళా మందిరంలో నిర్వహించదలచామని దానిని వచ్చే నెల జూలై 16వ తేదీకి వాయిదా వేసినట్లు ఆంధ్రప్రదేశ్ బిసి ఫెడరేషన్ నాయకులు తెలిపారు. అదే రోజున కాకినాడలో ఎమ్మెల్యేకి మద్దతుగా 50వేల మందితో బీసీలు ర్యాలీలు నిర్వహిస్తున్నారని అందువల్లే తాము వారి మనో భావాలను గౌరవిస్తూ వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. శనివారం కాకినాడలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ను ఆదివారం జరగనున్న సభ అనుమతి గురించి బీసీ నాయకులు, పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వరరావులతో పాటు పలువురు నాయకులు వెళ్లి ఎస్పీతో మాట్లాడారు. అనంతరం వారు తిరిగి వచ్చి ఆత్మ గౌరవ సభకు సంబంధించి వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ బిసి కులగణన, రిజర్వేషన్లు, పదోన్నతులు, హక్కులు వంటి అంశాలపై ఈ సభలో ప్రసంగించి తద్వారా సమస్యలను విని వాటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపేందుకు నివేదిక తయారు చేస్తామన్నారు. అయితే అదే రోజున 50వేల మంది బీసీ వర్గాల వారు సిటీ ఎమ్మెల్యేకి మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్నారని తాము కేవలం 5వేల మంది తోటే సభను నిర్వహిస్తామని అందువల్ల తమకంటే ఎక్కువ మంది ర్యాలీ చేపడుతున్నారని తెలిసి సంతోషం వ్యక్తపరుస్తూ తాము నిర్వహించబోయే సభను వాయిదా వేసినట్లు మల్లాడి చెప్పారు. వచ్చే నెల జూలై 16న సూర్య కళామందిరంలో సభ నిర్వహిస్తామని మల్లాడి తెలిపారు. ఇరు బీసీల మధ్య అవాంతరాలు, వివాదాలు రేగే అవకాశం ఉందని ఎస్పీ తెలియజేయడంతో తాము బీసీల ఐక్యత కోరుకునే వారిగా తమ సభను వాయిదా వేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో మరో నాలుగు ప్రదేశాల్లో బీసీ సభలను నిర్వహిస్తామని మల్లాడి చెప్పారు. గూడూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీసీల్లో ఐక్యత చాటేందుకు తాము సభలు నిర్వహించి వారిని చైతన్య పరుస్తామని తెలిపారు. బీసీల ఐక్యతకు భంగం కలిగే విధంగా తాము ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవర్తించమని గూడూరి అన్నారు. ఈ కార్యక్రమంలో..

బీసీ నాయకులు పప్పు దుర్గాప్రసాద్, మల్లాడి రాజేంద్రప్రసాద్, చొల్లంగి వేణుగోపాల్, మాకిరెడ్డి భాస్కర్ గణేష్, సుందరపల్లి గోపాలకృష్ణ, కొక్కిలిగడ్డ గంగరాజు, బలగం ప్రసన్నకుమార్, పెనుపోతు తాతారావు, రాయుడు నాగేశ్వరరావు, చింతా వెంకటేశ్వర్లు, ఆవుపాటి ఉమాశంకర్, బర్రె ప్రసాద్, మల్లాడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వం విద్యార్థులకు బంగారు భవిష్యత్



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : జగనన్న ప్రభుత్వంలో విద్యార్థులకు బంగారు భవిష్యత్ అని కో జడ్పీటీసీ నర్మాల కుమార్ అన్నారు. శనివారం దోసురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్ తో పాటు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో...

ఎంపీటీసీ పద్మజ - అప్పారావు, సర్పంచ్ సుజాత, పాఠశాల హెడ్ మాస్టర్ రోజా, కన్వీనర్ నేతల శ్రీను, గొర్లి ప్రసన్న కుమార్, గండి శ్రీదేవి, స్కూల్ కమిటీ చైర్మన్ వరలక్ష్మి, ఉపాధ్యాయలు, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ప్రోగ్రాం పై పరవాడలో డోర్ టు డోర్ కార్యక్రమం



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామంలో డోర్ టు డోర్ జగనన్న సురక్ష ప్రోగ్రాం నిర్వహించారు.. జగనన్న సురక్ష ప్రజలందరికీ వివరించారు..

ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ పి కనకారావు, మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పరవాడ సర్పంచ్ సిరపరుపు, అప్పలనాయుడు, ఉప సర్పంచ్ బండారు రామా రావు, వార్డ్ మెంబర్స్ పోతల అప్పలనాయుడు, పైలా హరీష్, ఈ ఓ ఆర్ డి పద్మజ, మరియు గ్రామ రెవెన్యూ అధికారి, కార్యదర్శి వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం సొమ్ముతో రాష్ట్రం సోకు

## - భాజపా ఎంపీ జీవీఎల్



గాజువాక(విజయభాను న్యూస్): కణితి రోడ్ లైన్స్ క్లబ్ లో నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ లబ్దిదారుల సమావేశం జరిగింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ ఎంపీ దక్షిణాది రాష్ట్రాల విప్ జీవీఎల్ నరసింహారావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జీవిఎల్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల ద్వారా ఐదు లక్షల ఆరోగ్య బరోసా ,ఈశ్రమ్ కార్డుల ద్వారా అసంఘటిత కార్మికులకు బరోస,పేదలకు ఇల్లు ,ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, కరోనా సమయంలో ఉచితంగా టీకాలు ,ప్రతి ఒక్కరికి ఉచిత బియ్యం, ప్రతి ఇంటికి నీటి కొళాయి వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రధాని మోడీ ఇస్తుంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తన స్టిక్కర్ వేసుకుంటున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులు ఎంపీ జీవీఎల్ సమక్షంలో....

ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు దేవనకొండ కృష్ణరాజు ,శశిధరన్ పిళ్లై,లలిత, మండల అధ్యక్షులు సోమశేఖర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బొండా.ఎల్లాజీ రావు ,గూటూరు .శంకర్రావు ,కిలానిముసలయ్య ,భువనేశ్వరి ,రమణ ,రోహిణి ,పావని ,గరికిన పైడ్రాజు ,పేర్ల సత్యారావు ,పేర్ల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో ఉత్సాహంగా అంతర్జాతీయ సదస్సు

గండేపల్లి (కాకినాడ), విజయభాను న్యూస్ : సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల, వైజాగ్ బే సెక్షన్తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న అడ్వాన్స్డ్ గ్లోబల్ ఇంజనీరింగ్ ఛాలెంజెస్ అంశంపై అంతర్జాతీయ సదస్సు ప్రారంభమయియంది. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్య అతిథిగా డాక్టర్ కె.శివకుమార్ పాల్గొనగా, టిసిఎస్ మాజీ ఉపాధ్యక్షుడు ఎంజిపిఎల్. నారాయణ మరో ముఖ్య అతిథిగా పాల్గొని సదస్సులో ప్రధాన ప్రసంగం చేశారు. ఇలాంటి కాన్ఫరెన్స్ ఇంజనీరింగ్ సవాళ్లపై జ్ఞానాన్ని పొందడంలో సహాయపడుతుందని, సాంకేతి కతలు మెరుగు పడుతుండడంతో పరిశోధనల తీరు కూడా రోజురోజుకు మారుతోందని చెప్పారు. యువత పరిశోధనల ద్వారా సుస్థిరత అభివద్ధిని అర్థం చేసుకోవాన్నారు. నానో, రోబో, టెక్నో, మొబైల్ అప్లికేషన్ మొదలైన వివిధ రకాల సాంకేతికతలను సాధించా లన్నారు. సమాజంలో సాంకేతికత ఆధారంగా విద్యను పెంచాలని చెప్పారు. ఈ రోజుల్లో ఎంటర్ప్రెన్యూర్షిప్ ఇన్నోవేషన్పై దృష్టి పెట్టాన్నారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల నుంచి 45 మంది పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం .శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ దోలా సంజరు, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డీన్లు డాక్టర్ ఎస్.రమాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్ల కల నిజమైంది :రామ్‌చరణ్


ఆసుపత్రి వద్ద పాపతో రామ్‌చరణ్, ఉపాసన

సినీ నటుడు రామ్‌చరణ్ సతీమణి ఉపాసన శుక్రవారం జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. ఆమె ఈనెల 20న ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తండ్రైన తరువాత తొలిసారి రామ్‌చరణ్ మీడియాతో తన ఆనందాన్ని పంచుకున్నారు. 'ఏ తండ్రికైనా తన బిడ్డను తొలిసారి తాకగానే ఎలాంటి అనుభూతి, ఆనందం కలుగుతాయో నాకు అలాగే ఉంది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కల సాకారం అయ్యింది. ఓ తండ్రికి ఇంతకన్నా ఆనందం ఏముంటుంది. ఈ సంతోషంలో మాటలు రావడం లేదు. ఉపాసన, పాపను అపోలో వైద్యులు బాగా చూసుకున్నారు. వారికి ధన్యవాదాలు. ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. వాళ్లు ఆరోగ్యంగా ఉండాలని పూజలు చేసిన అభిమానులకు కృతజ్ఞతలు. మీ ఆశీస్సులు ఎప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా. నాన్న చిరంజీవి చాలా సంతోషంగా ఉన్నారు. బాబు, పాప.. ఎవరు పుట్టినా ఏ పేరు పెట్టాలనే విషయమై నేనూ ఉపాసన ముందే మాట్లాడుకున్నాం. అదేంటో ఇప్పుడే చెప్పలేను. పేరు పెట్టే రోజున నేనే స్వయంగా మీతో పంచుకుంటా' అని పేర్కొన్నారు.

# #BoyapatiRAPO విడుదల తేదీ మార్పు






బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ #%BoyapatiRAPO ముగింపు దశకు చేరుకుంది. మాసీవ్ ఎనర్జీ ముందుగానే థియేటర్లలోకి రానుంది. దసరా సందర్భంగా అక్టోబర్ 20న విడుదల చేయాలని మొదట భావించిన ఈ చిత్రం సెప్టెంబర్ 15న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్ వైట్ అండ్ వైట్ సూపర్ చార్మింగ్‌గా కనిపిస్తున్నారు. తెల్లటి చొక్కా, లుంగీ ధరించి, పొలంలో కాఫీని ఆస్వాదిస్తూ విశ్రాంతి తీసుకుంటూ కనిపించారు. ఈ చిత్రంలో రామ్ గుబురు గడ్డంతో రగ్గడ్ లుక్‌లో కనిపిస్తారు. రామ్ ని మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు బోయపాటి. మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల రామ్ సరసన కథానాయికగా నటిస్తోంది.

# అందంగా లేవన్నారు..
## అయినా పట్టించుకోలేదు


శోభిత ధూళిపాళ

'కెరీర్ ప్రారంభంలో ప్రతీది ఒక యుద్ధమే' అంటోంది నాయిక శోభిత ధూళిపాళ. పలు చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించిన ఈ భామ ఇటీవల విడుదలైన 'పొన్నియిన్ సెల్వన్-2'లోనూ మెరిసింది. ఆమె ప్రస్తుతం 'ది నైట్ మేనేజర్' పార్ట్ 2 కోసం ముస్తాబవుతోంది. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభరోజుల్లో కెమెరా ముందు ఉండేంత అందంగా లేవంటూ విమర్శలను ఎదుర్కొన్నట్లు తెలిపింది. 'నేను ఇంకా సినిమా రంగంలోకి రాలేదు. నాకు బాగా గుర్తుంది...నేను ఆడిషన్స్ ఇచ్చే రోజుల్లో నేను అందంగా లేనని నా ముఖం మీదే చెప్పారు. చాలా బాధగా అనిపించింది. అయినప్పటికీ అవన్నీ పట్టించుకోకుండా చిత్రపరిశ్రమలో స్థానం సంపాదించుకోవాలనే నా కల కోసం ముందుకు కొనసాగాను' అని చెప్పుకొచ్చింది శోభిత.

# శత్రువులెవరో.. మిత్రులెవరో?


అర్షిణ్, సాయిరోనక్

విభిన్న చిత్రాల దర్శకుడిగా పేరు సంపాదించారు నీలకంఠ. ఆయన కాస్త విరామం తర్వాత తెరకెక్కిస్తున్న చిత్రం 'సర్కిల్'. సాయిరోనక్, బాబా భాస్కర్, అర్షిణ్ మెహతా, రిచా పనయ్ కీలక పాత్రలు పోషించారు. ఎమ్.వి.శరత్‌చంద్ర, టి.సుమలత, అన్నిత్‌రెడ్డి, వేణుబాబు నిర్మించారు. ఈ సినిమాని జులై 7న విడుదల చేయనున్నట్లు శుక్రవారం ప్రకటించాయి సినీ వర్గాలు. "ఓ ఫొటోగ్రాఫర్ జీవితం చుట్టూ అల్లుకున్న కథతో ఈ చిత్రం తెరకెక్కింది. తన జీవితంలో శత్రువులెవరో... మిత్రులెవరో తెలియని సందిగ్ధంలో కథానాయకుడు ఏం చేశాడనేది ఆసక్తికరమ"ని నిర్మాతలు తెలిపారు.

# తుదిశ్వాస వరకూ నటిస్తూనే ఉంటా


మురళీమోహన్

తెలుగు చిత్రసీమలో నాటి తరానికీ... నేటి తరానికి వారధిలా కనిపిస్తున్న కొద్దిమంది నటుల్లో మురళీమోహన్ ఒకరు. నటుడిగా, నిర్మాతగా 'జయభేరి' మోగించారు. ఆయన సినిమాలకే పరిమితం కాలేదు. వ్యాపారవేత్తగా, రాజకీయ నాయకుడిగానూ తనదైన ప్రభావం చూపించారు. 1973లో 'జగమే మాయ'తో కథానాయకుడిగా పరిచయమైన మురళీమోహన్... చిత్ర పరిశ్రమకి వచ్చి యాభయ్యేళ్లు పూర్తయ్యాయి. శనివారం ఆయన పుట్టినరోజు.

# తొలిషెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న సుడిగాలి సుధీర్ G.O.A.T



ముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం G.O.A.T (అనేది ఉపశీర్షిక. దివ్యభారతి నాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి పాగల్ ఫేమ్ నరేష్ కుప్పిలి దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఈ చిత్రం తొలిషెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ.. ఇటీవల విడుదల చేసిన టైటిల్ ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది. రీసెంట్‌గా హైదరాబాద్‌లో తొలిషెడ్యూల్‌ను పూర్తిచేశాం. ఈ షెడ్యూల్‌లో సుధీర్, హీరోయిన్ దివ్యభారతిలపై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ ఎపిసోడ్స్‌ను చిత్రీకరించాం. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా చిత్రాన్ని తెరకెక్కిసున్నాం. టెక్నికల్‌గా కూడా చిత్రం చాలా ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుంది అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, డీఓపీ: బాలాజీ సుబ్రమణ్యం, ఎడిటర్: కె.విజయవర్ధన్, ఆర్ట్: రాజీవ్ నాయర్, రచయిత: ఫణికష్ట సిరికి, పీఆర్‌ఓ: ఏలూరు శ్రీను, మదూరి మధు

# 'కాంతార' ప్రీక్వెల్ కోసం ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్న రిషబ్ శెట్టి..



గతేడాది సంచలనం సృష్టించిన సినిమాల్లో 'కాంతార' ఒకటి. చిన్న సినిమాగా విడుదలై అంచనాలకు మించి విజయాన్ని సాధించింది. కోట్లు వసూలు చేసి నిర్మాతలకు లాభాల పంట పండించింది. ఇక ఈ సినిమా రెండో భాగం వస్తోన్న విషయం తెలిసిందే. రెండో భాగం సీక్వెల్ కాదని.. గతంలో వచ్చిన సినిమాకు ప్రీక్వెల్ అని స్పష్టం చేశారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరలవుతోంది.

ఈ సినిమా షూటింగ్ ఆగస్టు 27 నుంచి మొదలుకానుందని సమాచారం. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. మొదటి భాగాన్ని తక్కువ బడ్జెట్‌తో నిర్మించినా.. రెండో దాన్ని మాత్రం భారీ బడ్జెట్‌తో తెరకెక్కించనున్నారు. అలాగే ఇందులో భూతకోల నేపథ్యాన్ని మరింత చూపనున్నారుట. దాని కోసం లోతుగా పరిశీలిస్తున్నారు. అలాగే రిషబ్ శెట్టి ఈ సినిమా కోసం గుర్రపు స్వారీలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. ఇక వచ్చే ఏడాదిలో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావలని మేకర్స్ భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రకటనతో ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగాయి. ఇక గతంలో రిషబ్ ఓ ఇంటర్వ్యూలో 'కాంతార 2' గురించి మాట్లాడుతూ.. తొలి భాగం కథ ఎక్కడైతే ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను కాంతార ప్రీక్వెల్‌లో చూపనున్నట్లు చెప్పారు. అలాగే పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.

# జాన్వీ కపూర్- వరుణ్ ధావన్‌ల 'బవాల్'.. ఆ విషయంలో ఫస్ట్ ఇండియన్ ఫిల్మ్‌గా...



వరుణ్ ధావన్ జాన్వీ కపూర్ జంటగా నటించిన సినిమా.. 'బవాల్' దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కించిన ఈ సినిమా జులైలో నేరుగా ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ కానుంది. అంతకంటే ముందు పారిస్‌లోని ఈఫిల్ టవర్ పై ఈ చిత్రాన్ని ప్రదర్శించబోతున్నట్టుగా సినీ వర్గాలు తెలిపినట్టు బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. "జులై రెండో/మూడో వారంలో ప్రీమియర్ వేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈఫిల్ టవర్‌పై సందడి చేయనున్న తొలి భారతీయ చిత్రంగా 'బవాల్' రికార్డుకెక్కనుంది. చిత్ర బృందంతో పాటు సినీ ప్రియులు, ఫ్రెంచ్ ప్రతినిధులు ఈ ప్రీమియర్‌కి హాజరు కానున్నారు. ఈ సినిమా చిత్రీకరణ అధిక భాగం పారిస్‌లోనే జరిగింది. కథలో అదొక భాగం" అని హిందీ మీడియా రాసింది.

# రేహానుకు చోటు




## యాషెస్ సిరీస్ రెండోటెస్ట్‌కు జట్టును ప్రకటించిన ఇంగ్లండ్

లండన్ : యాషెస్ సిరీస్ తొలిటెస్ట్‌లో అనూహ్య పరాజయాన్ని చవిచూసిన ఇంగ్లండ్ జట్టు.. ఆస్ట్రేలియాతో జరిగే రెండో టెస్ట్‌కు జట్టును ప్రకటించింది. ఆస్ట్రేలియాతో జరిగే రెండోటెస్ట్‌కు ఇంగ్లండ్-వేల్స్ క్రికెట్‌బోర్డు 18మంది ఆటగాళ్లతో కూడిన జట్టును ప్రకటించింది. ఆ జట్టులో లెగ్ స్పిన్నర్ రేహన్ అహ్మద్ అనూహ్యంగా చోటు దక్కించుకున్నాడు. బర్మింగ్‌హామ్ తొలిటెస్ట్‌లో గాయపడ్డ మొయిన్ అలీ స్థానంలో 18ఏళ్ల రేహన్ అహ్మద్‌కు చోటు దక్కింది. గత ఏడాది పాకిస్తాన్ పర్యటనకు వెళ్లిన ఇంగ్లండ్ జట్టులో సభ్యుడైన రేహన్.. కరాచీ టెస్టులో ఏడు వికెట్లతో సత్తా చాటాడు. లిసెస్టర్‌షైర్‌కు చెందిన లెగ్ స్పిన్నర్ రేహన్ 11 ఫస్ట్‌క్లాస్ మ్యాచుల్లో 37 వికెట్లు తీయడంతోపాటు 33.10తో యావరేజ్ 629పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, నాలుగు అర్ధసెంచరీలున్నాయి. లార్డ్ వేదికగా 28నుంచి ఆస్ట్రేలియాతో రెండోటెస్ట్ ప్రారంభం కానుంది.

# శ్రీలంక ఘన విజయం
## ఓమన్‌పై 10వికెట్ల తేడాతో గెలుపు




హరారే: ఐసిసి వన్డే ప్రపంచకప్ క్వాలిఫై గ్రూప్‌బిలో శ్రీలంక, స్కాట్లాండ్ జట్లు ఘన విజయం సాధించాయి. శుక్రవారం జరిగిన లీగ్ పోటీల్లో మాజీ ఛాంపియన్ శ్రీలంక జట్టు 10వికెట్ల తేడాతో ఓమన్‌ను ఓడించగా.. స్కాట్లాండ్ జట్టు 111పరుగుల తేడాతో యుఏఇపై ఘన విజయం సాధించింది. బులావయో వేదికగా జరిగిన పోటీలో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఓమన్ జట్టు హసరంగ(5/13) దెబ్బకు 30.2 ఓవర్లలో 98పరుగులకే కుప్పకూలింది. ఆ లక్ష్యాన్ని లంక జట్టు 15ఓవర్లలో వికెట్లేమీ నష్టపోకుండా ఛేదించింది. ఓపెనర్ దిముత్ కరుణరత్నే(61నాటౌట్) అర్ధ సెంచరీతో కదం తొక్కాడు. మరో ఓపెనర్ ప్రథుమ్ నిస్సంక(37 నాటౌట్)గా నిలిచాడు.

# క్వార్టర్స్‌లో ప్రణయ్ ఓటమి

తైపీ: తైపీ ఓపెన్ సూపర్300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. పురుషుల సింగిల్స్‌లో క్వార్టర్‌ఫైనల్‌కు చేరి ఆశలు రేపిన హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ ఓటమిపాలయ్యాడు. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో 9వ ర్యాంకర్ ప్రణయ్ 19-21, 8-21తో హాంకాంగ్‌కు చెందిన లాంగ్-అంగస్ చేతిలో ఓడాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో లాంగ్ 5వ ర్యాంక్‌లో ఉన్నాడు. తొలి గేమ్‌లో ప్రణరు తొలుత 65పాయింట్లతో ఆధిక్యతలో నిలిచాడు. తొలి గేమ్ పోటాపోటీగా సాగింది. ఇదే క్రమంలో 12-12, 19-19పాయింట్లతో లాంగ్‌కు సమంగా నిలిచాడు. ఆ తర్వాత ప్రణరు వరుసగా రెండు పాయింట్లు కోల్పోవడంతో లాంగ్ ఆ గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక రెండో గేమ్‌లో ప్రణరు ఆశించినస్థాయిలో రాణించలేకపోయాడు.



# గిరి ప్రదక్షిణలో ప్లాస్టిక్ వాడకం నిషేధం

## జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణలో నిషేధిత ప్లాస్టిక్ ను ఉపయోగించరాదని పేర్కొన్నారు. శనివారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ నిషేధం ఉన్నందున గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు అందించే ప్రసాదాలు, తీర్థ పానీయాలు ప్లాస్టిక్ కలిగిన వస్తువుల్లో అందించరాదని, అందుకు మీ సహకారం అవసరమని పేర్కొన్నారు. జివిఎంసి దాదాపు 100 పాయింట్లలో తాగునీరు ఏర్పాట్లు, పలుచోట్ల వైద్య శిబిరాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు అందించే ప్రసాద వితరణ కౌంటర్లు, ఇతర పానీయాలు ప్లాస్టిక్ రహిత వస్తువులలో అందించాలని, మట్టితో తయారుచేసిన కుండల్లో మజ్జిగలు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి చోటా గిరి భక్తులకు తెలిసే విధంగా బ్లూ కలర్ కలిగిన బెలూన్ వద్ద తాగునీరు, గ్రీన్ కలర్ బెలూన్ వద్ద డస్ట్ బిన్, రెడ్ కలర్ బెలూన్ వద్ద వైద్య శిబిరం అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని, చిన్నపిల్లలు తప్పిపోకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, దాదాపు 20 చోట్ల పిల్లలకు చేతి మణికట్టుపై ట్యాగ్ ను కట్టే ఏర్పాటు చేస్తామని, ట్యాగ్ పై మార్కర్ పెన్ తో తల్లి పేరు ఫోన్ నెంబర్ రాస్తారని పేర్కొన్నారు. గిరి ప్రదక్షిణ లో భాగంగా జివిఎంసి యంత్రాంగానికి స్వచ్ఛంద సంస్థలు ఆర్డబ్ల్యూఎస్ ప్రతినిధులు, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్. బృందాల సహకారాన్ని తీసుకుంటామన్నారు. స్వచ్ఛంద సంస్థలు తాము తెచ్చే ప్రసాదాన్ని సామాజిక బాధ్యతతో భక్తులకు అందించాలన్నారు. పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆహార పదార్థాలను గిరి ప్రదక్షిణలో వాహనాలలో తీసుకు వెళ్లేందుకు పోలీసులు అనుమతించడం లేదని తెలియజేయగా కమిషనర్ స్పందిస్తూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. గిరి ప్రదక్షిణ 32 కిలోమీటర్ల పరిధిలో దగ్గరగా ఉన్న దుకాణాలలో నిషేదిత ప్లాస్టిక్ పై ఎన్ఫోర్స్మెంట్ బృందాలతో దాడులు నిర్వహిస్తాయని పేర్కొన్నారు.




ఈ సమావేశంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, భారత వికాస్ పరిషత్ సెక్రటరీ పి.భాస్కరరావు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేదార్‌నాథ్ 'బంగారు తాపడం'పై ప్రత్యేక కమిటీ

డెహ్రాడూన్: ఇటీవల కేదార్‌నాథ్ ఆలయానికి చెందిన పూజారి బంగారు తాపడం చేసే ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, రూ.125 కోట్లు కుంభకోణం జరిగిందని సోషల్ మీడియాలో విమర్శలు చేయడం సంచలనం సృష్టించింది. దీనిపై వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి సత్పాల్ మహరాజ్ మాట్లాడుతూ.. విచారణ కమిటీలో సాంకేతిక నిపుణులతో పాటు స్వర్ణకారులను కూడా చేర్చాలని మత వ్యవహారాల కార్యదర్శి హరిశ్చంద్ర సెమ్వాల్‌ను కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా నిష్పక్షపాతంగా ఉందని దోషులను కఠినంగా శిక్షిస్తామని ఆయన పేర్కొన్నారు.

# రైతులకు సాగునీరు అందించే దిశగా చర్యలు చేపట్టండి




శ్రీకాకుళం, (విజయభాను న్యూస్) : ఖరీఫ్ లో సాగునీటి సమస్యలు లేకుండా, రైతులకు సాగునీరు అందించే దిశగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మత్స్య శాఖామాత్యులు సీదిరి అప్పలరాజు, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ పిరియా విజయ, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో గార మండలం ఎం.పి.పి రఘురామ్ గీత కార్మిక సంఘంలో సభ్యత్వ నమోదుకు కావలసిన అర్హతలు తెలపాలని కోరగా వెంటనే శాసన సభాపతి సంబంధిత ఎస్.ఈ.బి కి సమాధానం చెప్పాలని కోరగా సంబంధత అధికారి వివరణ ఇవ్వడం జరిగింది. ముందుగా గత సమావేశంలో ఆమోదించబడిన తీర్మానాలపై శాఖల వారీగా సమీక్షించడం జరిగింది. ఎచెర్ల ఎం.పి.పి మొదలవలస చిరంజీవి, రణస్థలం ఎం. పి.పి. టొంపు సీతారామ్ మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న పనులు పూర్తి స్థాయిలో జరగటం లేదని గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం పర్యటనలో అధికంగా త్రాగునీటి సమస్యలు వస్తున్నాయని పనులు పూర్తి స్థాయిలో జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. మొదటి విడతలో పెండింగ్లో ఉన్న పనులు రెండవ విడతలో పూర్తి చేయడం జరుగుతుందని సంబంధిత ఆర్.డబ్ల్యూ ఎస్.ఈ తెలిపారు. పాలకొండ శాసన సభ్యురాలు వి.కళావతి, రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న బోర్లు వేస్తే నీరు అందడం లేదు, బోర్లు వేసిన వాటికి మోటార్ బిగించడం లేదని మోటార్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. నిధులు ఉన్న పనులు సకాలంలో జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేసి సమస్యలు పరిష్కారించాలని కోరారు.

శాసన సభాపతి మాట్లాడుతూ పథకం సక్రమంగా అమలుకు కావలసిన చర్యలు చేపట్టాలని సర్వ సభ్య సమావేశంలో కీలక నిర్ణయంగా గుర్తించి పరిష్కరానికి చర్యలు చేపట్టాలన్నారు.

రాష్ట్ర పశు సంవర్థక, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి తల్లుల ఖాతాల్లో జగనన్న అమ్మఒడి జమ చేయనున్నారని సచివాలయాల్లో సంబంధిత అధికారులు కావలసిన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. వాలెంటీర్లు ఇంటింటికి వెళ్లి అర్హత ఉండి ప్రభుత్వ పథకం అందని వారిని గుర్తించి వారికి పథకాలు అందజేయాలన్నారు. ఎం.పి.పి లు, జెడ్పీటీసి లు భాద్యత వహించాలన్నారు. జూలై 1 నుండి ప్రతీ మండలంలో రోజుకు రెండు జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే జూలై నెలాఖరులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. రూ.700 కోట్లతో చేపట్టిన మంచినీటి పథకం, రూ 200 కోట్ల తో చేపట్టిన రిసెర్చ్ సెంటర్ ప్రారంభించనున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో చేపట్టవలసిన పనులు పై సమీక్షలు చేపట్టి పనులు వేగవంతం చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నేటికీ 27,500 గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయని అన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో మన జిల్లా 3వ స్థానంలో ఉందన్నారు. గృహాలకు కావలసిన మౌళిక వసతుల కల్పన పనులు త్వరలో పూర్తి కానున్నాయన్నారు.సర్వ సభ్య సమావేశంలో విద్యాశాఖ పై సమీక్షా కార్యక్రమం నిర్వహించారు, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మాట్లాడుతూ బదిలీల అనంతరం డిప్యూటేషన్ లు చేపడుతున్నారని సబ్జెక్ట్ టీచర్ డిప్యూటేషన్ జరిగేలా చూడాలన్నారు. పలాస ఎం పి. పి ఉంగ ప్రవీణ, కంచిలి ఎం.పి.పి దేవరాజ్, కళింగకోమటి కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు మాట్లాడుతూ పాఠశాల్లో సబ్జెక్ట్ టీచర్లు లేరని సబ్జెక్ట్ టీచర్లను నియమించేలా చర్యలు చేపట్టాలన్నారు. శాసన సభాపతి మాట్లాడుతూ వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ పిరియ విజయ మాట్లాడుతూ ప్రహరీ లేని పాఠశాలలను గుర్తించి ప్రహరీ నిర్మాణాలు చేపట్టాలని అలాగే సబ్జెక్ట్ టీచర్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని విద్యా శాఖ అధికారులకు ఆదేశించారు. వంశధార ఎస్.సి తిరుమల రావు మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ ద్వారా నేటికీ చేపడుతున్న పనులు వివరించారు. గుఱ్ఱపు డెక్క నీటి ప్రవాహానికి చాలా సమస్యగా మారిందని గుఱ్ఱపు డెక్క తొలగించడానికి జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేయడంతో గుఱ్ఱపుడెక్క తొలగించడం జరిగిందన్నారు. రాష్ట్ర పశు సంవర్థక, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు వంశధార ప్రాజెక్టు సమస్యలు పై చర్చించి, మంత్రివర్యులు మాట్లాడుతూ వంశధార షటర్ల సమస్యకు సంబంధించిన నివేదికలు ప్రభుత్వానికి అందజేయాలన్నారు.

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి జిల్లాలో చేపడుతున్న పనుల వివరాలను ప్రాజెక్ట్ డైరెక్టర్ చిట్టి రాజు వివరించారు. జిల్లా కలెక్టర్, మంత్రివర్యులు సూచనలమేరకు చెరువులు, కాలువల పనులు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంచిలి ఇసుక స్టాక్ పాయింట్ లో లక్ష మెట్రిక్ టన్నుల ఇసుక నిలువ చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ మాట్లాడుతూ అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి చేసుకుందామన్నారు.

# బోనులో చిక్కిన చిరుత



తిరుమల, **(విజయభాను న్యూస్) :** అలిపిరి నడక మార్గంలో ఏడో మైలు వద్ద మూడేళ్ల బాలుడిపై గురువారం దాడి చేసిన చిరుత బోనులో చిక్కింది. దాడి అనంతరం అలిపిరి మార్గంలో 150 ప్రాంతాల్లో అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. చిరుత సంచారాన్ని గమనించిన అటవీ శాఖ అధికారులు శుక్రవారం సాయంత్రం రెండు వేర్వేరు ప్రాంతాల్లో రెండు బోన్లను ఏర్పాటు చేశారు. నిన్న రాత్రి 10:45 గంటల ప్రాంతంలో చిరుత బోనులో చిక్కినట్లు అధికారులు తెలిపారు. బోనులో చిక్కిన చిరుతను తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఈవో ధర్మారెడ్డి పరిశీలించారు. ఒక్క రోజు వ్యవధిలోనే చిరుతను బంధించడంపై భక్తులు తితిదే అధికారులను అభినందిస్తున్నారు.

అలిపిరి నడక మార్గంలో బాలుడిపై చిరుత దాడి చేసిన ప్రదేశాన్ని తితిదే ఈవో ధర్మారెడ్డి శుక్రవారం మరోమారు పరిశీలించిన విషయం తెలిసిందే. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా.. భక్తులను ఎలాంటి ఇబ్బంది కలగకుండా పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు.

**బృందాలుగా భక్తులు**

– రాత్రి 7 గంటల తరువాత అలిపిరి నడక మార్గంలో గాలిగోపురం నుంచి 200 మంది చొప్పున భక్తులను బృందాలుగా పంపే ఏర్పాటు చేశారు. వీరితోపాటు సెక్యూరిటీ గార్డ్ ఉంటారు.

– చిన్న పిల్లలను బృందం మధ్యలో ఉంచుకుని అప్రమత్తంగా వెళ్లాలి.

– అలిపిరి మార్గంలో రాత్రి 10 వరకు భక్తులను అనుమతిస్తారు.

– సాయంత్రం 6 గంటల తరువాత ఘాట్‌రోడ్డులో వెళ్లే ద్విచక్ర వాహనదారుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయమై అధికారులు యోచిస్తున్నారు.

## రాజకీయ నేతలు మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు : వినేష్ పొఘట్

న్యూఢిల్లీ : వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు రాజకీయ నేతలు రెజ్లర్లపై తప్పుడు విషయాలు ప్రచారం చేస్తున్నారని కామన్‌వెల్త్ గేమ్స్ గోల్డ్ మెడల్ విజేత, ప్రముఖ రెజ్లర్ వినేష్ పొఘట్ ఆరోపించారు. ఒలిపింక్ మెడలిస్ట్లు సాక్షి మాలిక్, భజరంగ్ పునియా సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఈ అంశాలపై తాము ప్రజల ముందుకు వస్తామని వారు వెల్లడించారు.

లైంగిక వేధింపుల ఆరోపణలపై డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను అరెస్ట్ చేయాలని కోరుతూ సాక్షి మాలిక్, వినేష్ పొఘట్, భజరంగ్ పూనియా సహా పలువురు రెజ్లర్లు ఈ ఏడాది ఆరంభం నుంచి ఢిల్లీలో నిరసనలు చేపడుతున్న సంగతి తెలిసిందే. మహిళా రెజ్లర్ల పర్యవేక్షక కమిటీలో సభ్యుడిగా బీజేపీ నేత యోగేశ్వర్ దత్ నియామకాన్ని వినేష్ పొఘట్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. మహిళా రెజ్లర్లకు వ్యతిరేకంగా ఆయన బహిరంగ ప్రకటనలు చేస్తున్నారని ఆక్షేపించారు. అయినా ఆయనను కమిటీల్లో ఎందుకు కొనసాగిస్తున్నారని వినేష్ పొఘట్ నిలదీశారు.

# కోనసీమలో నేటి జనసేన వారాహి యాత్ర వాయిదా



మలికిపురం (కోనసీమ) : కోనసీమ జిల్లా మలికిపురంలో శనివారం నిర్వహించనున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ వారాహి యాత్ర బహిరంగ సభ వాయిదాపడింది. వర్షం కారణంగా ... నేటి సభ వాయిదా పడినట్లు జనసేన ప్రకటించింది. రేపటి వాతావరణ పరిస్థితులను బట్టి తరువాత నిర్ణయాన్ని తీసుకుంటామని వెల్లడించింది.

# విద్యార్థులకు ఇంటర్న్‌సిప్‌లపై సమీక్ష సమావేశం



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** విద్యార్థులకు ఇంటర్న్‌షిప్స్ కల్పనపై శనివారం రాష్ట్ర ఉన్నత విద్యమండలి సమీక్ష సమావేశం నిర్వహించింది. రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఏయూ పరంగా ఇంటర్న్‌షిప్ కల్పనకు జరుగుతున్న కృషిని వివరించారు. వర్సిటీ పరంగా పూర్తిస్థాయిలో ఇంటర్న్‌సిప్స్ కల్పిస్తామని రిజిస్ట్రార్ వివరించారు.

# రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల నేర ప్రవృత్తి, జీవనశైలిపై ప్రత్యేక నిఘా

## మాసాంతర నేర సమీక్షా సమావేశంలో – విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐ.పి.ఎస్.,

విజయనగరం (విజయభాను న్యూస్) : విజయనగరం జిల్లా పోలీసు అధికారులతో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ ఎం. దీపిక జూన్ 24న జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక మాట్లాడుతూ – వివిధ పోలీసు స్టేషనుల్లో రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల నేర ప్రవృత్తి, ప్రవర్తనపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రౌడీ షీట్లు కలిగిన వ్యక్తులు ఇంత వరకు ఏయే నేరాలకు పాల్పడ్డారు. వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన కేసులు ఏ స్థాయిలో ఉన్నాయి, ప్రస్తుతం సదరు వ్యక్తుల నేర ప్రవృత్తి, ప్రవర్తన, జీవనశైలి గురించి సంబంధిత అధికారులను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీట్లు తెరవబడి, సత్ప్రవర్తన కలిగి, నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, సామాన్య జీవనం సాగిస్తూ, భవిష్యత్తులో ఎటువంటి నేరాలకు పాల్పడరన్న వ్యక్తుల షీట్లును డిఎస్పీ స్థాయి అధికారులు ఒకసారి సమీక్షించి, వాటిని మూసివేయాలన్నారు. రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన, జీవనశైలిని గురించి క్షేత్రస్థాయి విచారణలో మహిళా సంరక్షణ పోలీసుల సహకారాన్ని తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణ, రవాణను అరికట్టి, విద్యార్థులు, యువతకు మత్తు పదార్థాల వలన కలిగే అనర్ధాలను వివరించేందుకు అవగా కార్యక్రమాలు చేపట్టాలని, విద్యా సంస్థలు, ముఖ్య కూడళ్ళలో ప్రత్యేకంగా రూపొందించిన హోర్డింగులను ఏర్పాటు చేయాలన్నారు. గంజాయిని విక్రయించే చిన్న వ్యాపారులు, గంజాయి సేవించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి ఎక్కడ నుండి తీసుకొని వచ్చి నది, అందుకు కారకులైన వ్యక్తుల సమాచారాన్ని విచారణలో రాబట్టి, వారిని కేసుల్లో నిందితులుగా చేర్చాల న్నారు.



నిందితులకు శిక్ష పడేందుకు కొన్ని కేసులను సంబంధిత పోలీసు అధికారులు ప్రాధాన్యత కేసులుగా తీసుకొని, వాటిలో ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తయి, నిందితులకు శిక్షపడే విధంగా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. "జగనన్నకు చెబుదాం" వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతను ఇచ్చి, నిర్ధిష్ట సమయంలోగా చర్యలు చేపట్టి, వివరాలను పోర్టల్లో అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం, జిల్లా ఎస్పీ గ్రేవ్ కేసులను, పోక్సో కేసులు, నాన్ గ్రేవ్ కేసులను సమీక్షించి, దర్యాప్తు పెండింగులో ఉన్న కేసుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, కోర్టుల్లో అభియోగ పత్రాలు దాఖలు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com